సూర్య
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

సంపుటి 18 | సంచిక 202

గురువారం | 15 మే 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ విదియ రా.12.27, అనూరాధ ఉ.10.23 వర్జ్యం సా.4.23 నుంచి 6.11 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.21 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● రక్షణ రంగ షేర్ల జోరు ● మెటల్, రియల్టీ, టెక్నాలజీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు ● తగ్గిన రిటైల్, అమెరికా ద్రవ్యోల్బణం మార్కెట్లకు సానుకూలం ● సెన్సెక్స్ 182, నిఫ్టీ 88 పాయింట్ల వృద్ధితో క్లోజ్

## సుప్రీం సీజేఐగా బిఆర్ గవాయి



6 లో

● సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ● రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం ● హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ

## ఆపరేషన్ సిందూర్‌పై దుష్ప్రచారం

● భారత్‌లో గ్లోబల్ టైమ్స్ ఖాతా బ్లాక్ ● తప్పుడు కథనాలు వ్యాప్తి చేస్తోందని భారత ప్రభుత్వం ఆగ్రహం



వివరాలు-6లో

## సెమీ కండక్టర్ మిషన్
# వేగవంతం

● కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు ● వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ● డిస్ప్లే డ్రైవర్ చిప్లను తయారీ ప్లాంట్ నిర్మాణం ● డిజైన్ అవుట్‌పుట్ నెలకు 36 మిలియన్ యూనిట్లు సామర్థ్యం ● రక్షణ పరికరాలు మరియు కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రోత్సాహం



6 లో

## మహిళలకు లీగల్ పోస్టులు ఇవ్వరా? : సుప్రీం ప్రశ్న



6 లో

● రఫేల్ జెట్లే నడుపుతున్నారు ● సైన్యంలోని లీగల్ బ్రాంచీల్లోకి వాళ్లను ఎందుకు నియమించరు?

## వృద్ధిరేటులో పశుసంవర్ధక శాఖ
# కీలక పాత్ర



2 లో

● రాష్ట్ర జీఎస్డీపీలో 11.23 శాతం వాటా పశుసంవర్ధక శాఖదే ● నేడు కోడిగుడ్ల ఉత్పత్తిలో 1, మాంసం ఉత్పత్తిలో 5, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో ఉన్నాం ● పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుంది ● గ్రామాల్లో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్ రద్దు చేస్తాం ● విజయవాడలో జరిగిన పశు సంవర్ధక శాఖ - టెక్ 2.0 కాన్క్లేవ్‌లో పాల్గొన్న సీఎం నారా చంద్రబాబు

## దేశ రక్షణ వ్యవస్థలోకి
# భార్గవాస్త్రం



6 లో

● దేశ రక్షణ వ్యవస్థలోకి మరో సరికొత్త క్షిపణి ● విజయవంతంగా పరీక్షించిన భారత్ ● డ్రోన్ విధ్వంసక సూక్ష్మ క్షిపణి వ్యవస్థ

ఫిక్స్ చేసిన టార్గెట్లను విజయవంతంగా చేరుకుందన్న అధికారులు

న్యూఢిల్లీః భార్గవాస్త్ర అనేది సూక్ష్మ క్షిపణి ఆధారిత కౌంటర్-డ్రోన్ సిస్టమ్, ఇది డ్రోన్ల నుండి వచ్చే ముప్పును ఎదుర్కోవడానికి రూపొందించబడింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఆరోగ్య కేంద్రాల పనితీరులో
## పలు జిల్లాలు ముందంజ

● కృష్ణా, విజయనగరం, ప్రకాశం జిల్లాలు ముందంజ ● వెనుకబడ్డ రాయలసీమ- అట్టడుగున అనంతపురం జిల్లా ● జిల్లా వైద్యాధికారుల పనితీరుపై ఆరోగ్య శాఖా మంత్రి అసంతృప్తి ● జిల్లా కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట వేయాలని ఆదేశం ● ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలుపై మంత్రి సుదీర్ఘ సమీక్ష

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో వివిధ ఆరోగ్య సేవలు, పథకాలు అమలవుతున్న తీరుపై ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం నాడు మూడున్నర గంటల పాటు సుదీర్ఘ సమీక్ష చేపట్టారు. జిల్లాల వారీగా అమలు తీరును సోదాహరణంగా వెల్లడించి ర్యాంకులను ప్రకటించారు.



2 లో

## రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

● రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ● పారిశ్రామికవేత్తలకు అనుకూల వాతావరణం రాష్ట్రంలో కల్పిస్తున్నాం ● రాష్ట్రాభివృద్ధిలో అధికారులు కూడా భాగమవ్వాలి ● ఏపీఐఐసీ కార్యాలయంలో నిర్వహించిన జీ.యంల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి టి.జి భరత్



వివరాలు-2లో

## బుడమేరు గట్టు రక్షణకు
## రిటైనింగ్ వాల్



● సీజన్ మొదలయ్యేలోగా పనులు పూర్తిచేయాలి ● బుడమేరు వరదకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు ● గతంలో బుడమేరు గట్టుకు 3 గండ్లుపడిన ప్రాంతాలను పరిశీలించిన మంత్రి నిమ్మల

వివరాలు-2లో

## అంతా ఇంతే!




వచ్చేదంతా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యుగమే కదా సార్

## భారత్‌పై యూనస్
# అక్కసు



6 లో

● సెవెన్ సిస్టర్స్‌పై మరోసారి నోరుపారేసుకున్న బంగ్లా ప్రభుత్వాధినేత ● బంగ్లా, నేపాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలకు ఆర్థిక ప్రణాళిక అందించాలని డిమాండ్

## ఘనంగా మహానాడు
# నిర్వహిస్తాం

● మంత్రుల సమావేశంలో నిర్ణయం ● 27,28,29 తేదీల్లో కడపలో మహానాడు



3 లో

మూడు రోజుల పాటు తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహించనున్నారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మంత్రుల సమావేశం జరిగింది. తెలుగు దేశం పార్టీ మహానాడు నిర్వహణపై ఈ సమావేశంలో చర్చించారు.

## జూన్ మొదటి వారంలో
# మసులా ఫెస్ట్



● మచిలీపట్నం బీచ్‌ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం ● 10 లక్షలకుపైగా హాజరయ్యే అవకాశాలు ● పర్యాటకులను ఆకర్షించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు ● ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

వివరాలు-2లో

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ
# దళాధిపతుల భేటీ



6 లో

భారత రాష్ట్రపత్రి ద్రౌపదీ ముర్ము తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్తో పాటు త్రివిధ దళాదిపతులు భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా పూర్తి చేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన వివరాలను అధికారులు రాష్ట్రపతికి వివరించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు పోరాడిన తీరును ఈసందర్భంగా రాష్ట్రపతి అభినందించారు.



# ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన హోంమంత్రి అనిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కృష్ణా జిల్లా ఉయ్యూరు రూరల్ కొత్త పోలీస్ స్టేషన్ భవనాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. గత టీడీపీ హయంలో 80శాతం పూర్తయినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన నిర్మాణాలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేసి ప్రారంభిస్తోందని హోంమంత్రి వెల్లడించారు. రహదారి విస్తరణ కారణంగా భవనాలను అప్పట్లో తొలగించారు. ఎంతో సహృదయంతో గండిగుంట గ్రామానికి చెందిన సామాజిక వేత్త సజ్జా వెంకటేశ్వరరావు ప్రభుత్వ కార్యాలయాలకు గండిగుంట శివారు కాకానీనగర్‌కు సమీపంలో 1 ఎకరం 85 సెంట్లు స్థలాన్ని ఇచ్చి దాతృత్వం చాటుకోవడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రూ.25లక్షలతో ఉయ్యూరు రూరల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని నిర్మించినట్లు స్పష్టం చేశారు. ఆధునిక హంగులతో భవనాన్ని నిర్మించేందుకు..కృషి చేసిన అందరినీ హోంమంత్రి అభినందించారు. శ్రమదానం, జన్మభూమి , పీ4 కార్యక్రమాలు సీఎం చంద్రబాబునాయుడులోని సామాజిక బాధ్యతకు నిదర్శనమని హోంమంత్రి అనిత అన్నారు. ఉన్నఊరు, కన్నతల్లిని మరవొద్దన్నదే ఆయన సిద్ధాంతమన్నారు. విజిబుల్‌తో పాటు ఇన్విజిబుల్ పోలీసింగ్‌కు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఏపీలోనే కృష్ణా జిల్లాలో అత్యధిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. డ్రోన్లు సహా టెక్నాలజీ ద్వారా నేరాలను నియంత్రిస్తామన్నారు. డ్రోన్ ఎగిరితే నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెట్టేలా పోలీస్ నిఘా వ్యవస్థ పటిష్టం చేసినట్లు స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో ఓ పోలీస్ మనస్తత్వం కలిగిన వారు ఉండాలి..అప్పుడే నేరరహిత సమాజం సాధ్యమని హోంమంత్రి పేర్కొన్నారు. లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సహకరించడమే కాకుడా ఎక్సైజ్ శాఖలో కీలక సంస్కరణలు చేపడుతోన్న మంత్రి కొల్లురవీంద్రకి అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర వృద్ధిరేటులో పశుసంవర్ధక శాఖ కీలక పాత్ర

● రాష్ట్ర జీఎస్డీపీలో 11.23 శాతం వాటా పశుసంవర్ధక శాఖదే ● నేడు కోడిగుడ్ల ఉత్పత్తిలో మొదటి, మాంసం ఉత్పత్తిలో 5, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో ఉన్నాం ● పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుంది ● గ్రామాల్లో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్ రద్దు చేస్తాం ● పశుసంవర్ధక శాఖలో టెక్నాలజీతో మెరుగైన ఫలితాలు ● కులవృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు ● విజయవాడలో జరిగిన పశు సంవర్ధక శాఖ - టెక్ 2.0 కాన్క్లేవ్‌లో పాల్గొన్న సీఎం నారా చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉందని, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడల్లా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. విజయవాడలో బుధవారం హోటల్ మురళీ ఫార్చ్యూన్‌లో జరిగిన పశు సంవర్ధక శాఖ – టెక్ 2.0 కాన్క్లేవ్‌లో సీఎం పాల్గొన్నారు. లైవ్ స్టాక్ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పేదరికాన్ని తగ్గించాలనే లక్ష్యంతో (గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టయినబుల్ (ట్రాన్స్ ఫర్మేషన్) సంస్థ ఈ వర్క్ షాపు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సమావేశాలకు హాజరవుతూ కొత్త విషయాలను అందరూ నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వృత్తుల వారితో ముచ్చటించారు. వారి ఆదాయ, వ్యయాలపై చర్చించారు. సుమారు మూడు గంటలకు పైగా సీఎం సమావేశంలో పాల్గొన్నారు.

**అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న ఏపీ**

భారతదేశం ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో అగ్రగామి కాగా మన రాష్ట్రం అందులో వేగంగా పురోగతి సాధిస్తుండటం శుభ పరిణామం. గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానం, మాంసం ఉత్పత్తిలో 5వ స్థానం, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో మన రాష్ట్రం ఉంది. లైవ్ స్టాక్‌లో 2014–15లో ్రూ రూ.43,127 కోట్లు ఉండగా....2018–2019 నాటికి దానిని రూ.91,633 కోట్లకు పెంచాం. 2014–19 మధ్య 21 శాతం ఉండగా2019–24 మధ్య ఈ వృద్ధి 11 శాతానికి తగ్గింది. 202425లో రూ.1.69 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రాష్ట్రాలో ఇది 11.23 శాతం. 202526 సంవత్సరానికి ఈ రంగంలో జీఎస్డీపీ వృద్ధి లక్ష్యం రూ.1,95,460 కోట్లుగా పెట్టుకున్నాం.

**పాడి రంగంతో పేదల జీవితాల్లో మార్పు**

లైవ్ స్టాక్‌పైన 42 లక్షల కుటుంబాలు అధారపడి జీవిస్తున్నాయని, పాడి పరిశ్రమ ద్వారా పేదల బతుకుల్లో మార్పు వస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో రైతుల ఆదాయాలు రెట్టింపు అయ్యాయి. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వాలు సమర్థవంతంగా పని చేయలేదు. మా ప్రభుత్వంలో పాడి పరిశ్రమలో 22 శాతం సీఏజీఆర్ సాధించాం. జీఎస్టీలో రూ.లక్షా 69 వేల కోట్ల రూపాయలే లైవ్ స్టాక్ విభాగం నుండి వస్తోంది. 18 లక్షల హెక్టార్లలో ఉద్యానవన పంటలు సాగైతే రూ.లక్షా 55 వేల కోట్ల ఆదాయం వస్తుంది. అదే 50 లక్షల హెక్టార్లలో పండే వ్యవసాయ పంటల కారణంగా రూ.55 వేల కోట్లు వస్తోంది. అందుకే అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యానవన పంటలను ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నాం. 18 లక్షల హెక్టార్లను 36 లక్షల హెక్టార్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

**వ్యవసాయ రంగంలో మనమే టాప్**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంది. కానీ సేవల రంగం కూడా మెరుగవ్వాలి. ఇండస్ట్రీలు కూడా పెరగాలి. తెలంగాణ ఆదాయంలో 67 శాతం సేవల రంగం నుండే వస్తోంది. అదే మన రాష్ట్రంలో 46 శాతం మాత్రమే ఉంది. రాష్ట్రంలో సేవల రంగంతోపాటు ఇండస్ట్రీని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. మంచి అరోగ్యం కోసం ప్రోటీన్ ఫుడ్ వైపు ప్రజలు మళ్లుతున్నారు. మిల్లెట్స్ వంటి వాటిపై ఆసక్తి చూపతున్నారు. వీటితోపాటు పండ్లు, కూరగాయలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకోసమే మనం ఉద్యానవన పంటలను అధికంగా పండించాలి. ఉద్యావన పంటల సంరక్షణ కోసం మైక్రో ఇరిగేషన్ చాలా అవసరం. మైక్రో ఇరిగేషన్‌పై అప్పటి వాజ్ పేయి ప్రభుత్వానికి నేనొక నివేదిక ఇచ్చాను. ఆ నివేదికనే ఇప్పటికీ మైక్రో ఇరిగేషన్‌కు ఒక బైబిల్‌గా వాడుతున్నారు. మైక్రో ఇరిగేషన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిరునామాగా ఉంది.




**పాడి, పౌల్ట్రీ పరిశ్రమలను లాభాల బాట పట్టిస్తాం**

పాడి, పౌల్ట్రీ పరిశ్రమలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుంది. ఈ రెండు రంగాలను లాభాల బాట పట్టిస్తాం. గ్రామస్థాయిలో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్, హౌస్ టాక్స్ రద్దు చేస్తాం. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ఆన్ లైన్ లో పెడతాం. అలాగే రాష్ట్రంలో మొబైల్ అంబులెన్స్ లు ఎన్ని ఉన్నాయి, ఇంకెన్ని అవసరమో అధ్యయం చేస్తాం. నరేగా ఇంటిగ్రేట్ చేస్తున్నాం. అవసరమైతే వాటిని డ్వాక్రాకు అప్పగిస్తాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడి దానిపై కార్యాచరణ రూపొందిస్తాం. ప్రతి రైతుకు నరేగా ద్వారా వాటర్ సప్లయ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. బీసీల్లో కులవృత్తుల వారిని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. యాదవ, కురబలతో పాటు అన్ని వర్గాల వారిని ఆదుకుంటాం. డెయిరీకి మైక్రో ఇరిగేషన్ వర్తింపచేస్తాం. మైక్రో ఇరిగేషన్‌లో 2.50 లక్షల ఎకరాలకు ఈ ఏడాది ప్రాధాన్యత ఇచ్చాం. సోలార్ పవర్ వెయ్యి యూనిట్ల వరకు పర్మిషన్ ఇస్తాం. మహిళలు తేలిగ్గా గడ్డి కోసేలా కటింగ్ మిషన్స్ అందుబాటులోకి తెస్తాం. డెయిరీని ఎలా ముందుకు తీసుకుపోవాలి, ఖర్చు ఎలా తగ్గించాలి పశువుల ఎలా చూసుకోవాలనే అంశంపై అధ్యయనంతో అవగాహన కల్పిస్తాం.

**నేను నిత్య విద్యార్థిని**

నేనెప్పుడూ నిత్య విద్యార్ధిగా నేర్చుకుంటూనే ఉంటాను. టెక్నాలజీలో చాలా మార్పులు వస్తున్నాయి. దాన్ని అందిపుచ్చుకున్నవారు మాత్రమే ముందుకు సాగగలరు. హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసిన కారణంగా ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం పొందుతున్న వారు భారతీయులు కాగా అందులో 35 శాతం మంది తెలుగు వారు ఉన్నారు. ప్రస్తుతం నాలెడ్జ్, టెక్నాలజీ అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించుకొని ఎంట్రప్రెన్యూర్లను తయారు చేయాలి. అందుకోసం ఏర్పడిన సంస్థనే జీఎఫ్ఎస్టీ. ఈ సంస్థ ముందుకు సాగేందుకు కొంతమేరకు మేం సహాయపడతాం... దీన్ని జాతీయ స్థాయిలో గొప్ప సంస్థగా రూపు దిద్దవలసింది నిర్వాహకులే. నాంది ఫౌండేషన్ నా సహాయంతో రెడ్డి ల్యాబ్స్ అధినేత అప్పట్లో ప్రారంభించారు. ఆ తర్వాత దాని నిర్వహణ ఆనంద్ మహీంద్రా చేతికి వెళ్లింది. ఇప్పుడు నాంది ఫౌండేషన్ ఎంత సేవ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. అలాగే బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ఒక ట్రస్టు గా ఆ రంగంలో సేవలందిస్తున్న సంస్థల్లో దేశంలోనే మేటైన ట్రస్టుగా ఉంది. అలాగే ఎన్. టి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నాం.

**ఐదేళ్ల విధ్వంసాన్ని అధిగమిస్తున్నాం**

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగింది మామూలు విధ్వంసం కాదు. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజలపై వేసి వెళ్లారు. బ్రాండ్ ఏపీ మైనస్‌కు పడిపోయింది. ఆంధ్రప్రదేశ్ పేరు చెబితేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోయారు. అమ్మో ఏపీకి రామంటూ పరుగులు తీశారు. నా విశ్వసనీయతతో అందర్నీ రాష్ట్రానికి తిరిగి తీసుకొస్తున్నాను. ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. పేదరిక నిర్మూలనతో పాటు ఆర్థిక వ్యత్యాసాలు తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పనిచేస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

**వివిధ వృత్తిదారులతో సీఎం ముఖాముఖి**

**గొర్రెల ఫామ్ నడువుతున్న నరేంద్ర యాదవ్ మాట్లాడుతూ**

గొర్రెల పెంపకంపై తెలుసుకునేందుకు ప్రతి రోజూ యువకులు మా ఫామ్ కు వస్తుంటారు. మేము గొర్రెల పెంపకంపై ప్రభుత్వ ఆస్పత్రుల నుంచే సలహాలు తీసుకుంటున్నాము. జమ్మలమడుగు నియోజకవర్గంలో మమ్మల్ని ఆదర్శంగా తీసుకుని 13 మంది గొర్రెల ఫామ్‌లు పెట్టుకున్నారు. మాకు 24 గంటలూ సింగిల్ ఫేజ్ విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలి.

**కోవా తయారీదారు జుబేదా మాట్లాడుతూ**

మేము పాల కోవా తయారుచేస్తాం. 2014లో మీరు సీఎం అయ్యాక డ్వాక్రా బజార్లలో విక్రయించేవాళ్లం. 2017లో పశువుల పెంపకం చేపట్టాము. 200 గేదెలు ఉండేవి. గత ప్రభుత్వంలో ఇబ్బందులు వచ్చాయి. కేసులు పెట్టి వేధించారు. అయినా ధైర్యంగా నిలబడ్డాను.

**డెయిరీ నడువుతున్న శ్రీపద్మ మాట్లాడుతూ**

పశువుల మేత కోసం గడ్డి పెంచుకోవాలంటే నీరు పెట్టడానికి మనిషిని పెట్టుకోవాలి. ఇందుకోసం పశుసంవర్ధక సంస్థ ద్వారా సాయం చేయండి. నా దగ్గర 50 పశువులు ఉన్నాయి. నెలకు రూ.15 వేలు కరెంటు బిల్లు వస్తోంది.

## మాజీ మంత్రి నుంచి అటవీ భూములను రక్షించలేనివారిపై చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రరెడ్డి కుటుంబం చిత్తూరు జిల్లాలో అటవీ, ప్రభుత్వ, బుగ్గ మఠం భూములను ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డి.జి. విచారణ చేసి నివేదిక ఇచ్చారు. ఈ నివేదికలో సంబంధిత శాఖల భూములు అక్రమణలకు గురవుతుంటే రక్షించలేని వారిని బాధ్యులను చేయాలని, ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఫార్సు చేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కల్యాణ్ ఈ నివేదికను పరిశీలించారు. అటవీ భూముల అక్రమణలకు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డి.జి. సిఫార్సులకు అను గుణంగా చర్యలకు ఉపక్రమించాలని కల్యాణ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. అటవీ భూములను సంరక్షించలేకపోయిన అధికారులను గుర్తించి నివేదిక రూపొందించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా భూములు ఆక్రమించినవారిపై క్రిమినల్ కేసులతోపాటు, అటవీ పర్యావరణ చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

## రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో అన్ని జిల్లాల జీ.యంలతో నిర్వహించిన కాన్ఫరెన్స్లో పరిశ్రమల శాఖ కమిషనర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు, పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న కంపెనీలకు సంబంధించిన అనుమతుల వివరాలు ఆరా తీశారు. గత 5 ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. ఆర్సెలార్ మిట్టల్, బిపిసిఎల్, ఎల్.జి ఎలక్ట్రానిక్స్, టఫే, టాటా కన్సల్టెన్సీతో పాటు అన్ని కంపెనీల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఇండస్ట్రియల్ పాలసీ ఎంఎస్ఎంఈ పాలసీలను వివరించారు. పారిశ్రామికవేత్తలకు ఇవ్వాల్సిన రాయితీల గురించి జిల్లాల వారీగా, పరిశ్రమల వారీగా చర్చించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఏ జిల్లాలో పరిశ్రమలు పెడుతున్నారో అక్కడి అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోందన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి సమస్య ఉండకూడదన్నారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్రాభివృద్ధిలో అధికారులు భాగమవ్వాలని మంత్రి చెప్పారు. పెద్ద పెద్ద కంపెనీలతో పాటు ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటవుతున్నాయన్నారు. దీని ద్వారా స్థానికంగా పెట్టుబడులు రావడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు.

# ఆరోగ్య కేంద్రాల పనితీరులో పలు జిల్లాలు ముందంజ

● కృష్ణా, విజయనగరం, ప్రకాశం జిల్లాలు ముందంజ ● వెనుకబడ్డ రాయలసీమ- అట్టడుగున అనంతపురం జిల్లా ● జిల్లా వైద్యాధికారుల పనితీరుపై ఆరోగ్య శాఖా మంత్రి అసంతృప్తి ● జిల్లా కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట వేయాలని ఆదేశం ● పర్యవేక్షణ, పనితీరు మెరుగుపర్చడానికి స్పష్టమైన నిర్దేశాలు ● ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలుపై మంత్రి సుదీర్ఘ సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో వివిధ ఆరోగ్య సేవలు, పథకాలు అమలవుతున్న తీరుపై ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం నాడు మూడున్నర గంటల పాటు సుదీర్ఘ సమీక్ష చేపట్టారు. జిల్లాల వారీగా అమలు తీరును సోదాహరణంగా వెల్లడించి ర్యాంకులను ప్రకటించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వివిధ పథకాల అమలును పర్యవేక్షించే జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు(డిఎంహెచ్వోలు) మరియు జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్తలు(డిసిహెచ్ఎస్లు) పనితీరుపై కొంత అసంతృప్తిని వ్యక్తం చేసి వారు జవాబుదారీ తనంతో పనిచేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా వైద్యాధికారుల కార్యాలయాలపై వస్తున్న అవినీతి ఆరోపణలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసి, అవినీతిని అడ్డుకట్ట వేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు (డీఎంహెచ్వోలు), జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్తల (డీసీహెచ్ఎస్లు)తో మంగళవారం నాడు వెలగపూడిలోని ఏపీ సచివాలయం నుండి వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఇతర విభాగాధిపతులు సమీక్షా సమావేశంలో పాల్గొనగా ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్ వర్చువల్గా పాల్గొన్నారు.

జిల్లాలవారీ పనితీరు : అంతర్గత మదింపు ప్రకారం జిల్లాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల్ని అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పిహెచ్సిలు) మరియు పట్టణ ప్రాంతాల్లో పనిచేసే పట్టణ పిహెచ్సిల పనితీరును మంత్రి వెల్లడించారు. ఈ విషయంలో ఉమ్మడి కృష్ణా జిల్లా మొదటి స్థానంలోనూ, విజయనగరం మరియు ప్రకాశం జిల్లాలు ఆ తరువాతి స్థానంలోనూ ఉన్నాయని ఆయన తెలిపారు. అనంతపురం జిల్లా పనితీరులో అట్టడుగు స్థానంలో ఉండగా, మిగిలిన 3 రాయలసీమ జిల్లాలు క్రింది స్థానాల్లో ఉండడంపై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆందోళన వెలిబుచ్చారు. ఆయా జిల్లాల పనితీరుకు సంబంధించి జిల్లా వైద్యాధికారుల నుంచి వివరణ అడిగారు. ఈ పరిస్థితిని మెరుగుపర్చడానికి తగు చర్యల్ని చేపట్టాలని ఆయన ఆదేశించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరులో వెనుకబడడంతో పాటు రాయలసీమలోని సెకండరీ ఆసుపత్రుల పనితీరుపై కూడా మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. నిర్దేశిత లక్ష్యాల్లో 7 జిల్లాలు 10 శాతం(అనంతపురం, కర్నూలు)నుంచి 24 శాతం( తిరుపతి జిల్లా) మేరకే శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో మాత్రం 42 శాతం మేరకు శస్త్ర చికిత్సలు జరిగాయి. ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల్లో కూడా రాయలసీమ ప్రాంతంలోని ప్రభుత్వ సెకండరీ ఆసుపత్రుల తీరు మెరుగుపడాలని మంత్రి సూచించారు. దీంతోపాటు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల వినియోగంలో రాయలసీమ జిల్లాల్లోని సెకండరీ ఆసుపత్రులు బాగా వెనుకబడడంపై మంత్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వైయస్సార్ జిల్లాలోని సెకండరీ ఆసుపత్రులు చేసిన సర్జరీల్లో కేవలం 3 శాతమే ఎన్టీఆర్ వైద్య సేవలో నమోదయ్యాయి. మొత్తమ్మీద రాయలసీమ జిల్లాల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద గరిష్టంగా 25 శాతం చికిత్సలు మాత్రమే నమోదవడం ఆందోళనకరమని, ఈ విషయంలో కనీసం 30 శాతం శస్త్ర చికిత్సలు ఎన్టీఆర్ వైద్య సేవలో నమోదు చేయడానికి తగు చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. జిల్లా వైద్యాధికారులు, పాలనా సిబ్బందిలో ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుంటారన్న భయం లేకుండా పోయిందని, ఈ పరిస్థితిలో తగు మార్పు తేవడానికి మంత్రిత్వ శాఖలోని సంబంధిత ఉన్నతాధికారులు అవసరాల మేరకు తక్షణమే స్పందించి, తగు చర్యలు చేపట్టి , అక్రమాలకు వ్యతిరేకంగా సరైన సందేశాన్నివ్వాలని మంత్రి స్పష్టం చేశారు.

## బుడమేరు గట్టు రక్షణకు రిటైనింగ్ వాల్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత వర్షాకాలంలో ఆకస్మికంగా వచ్చిన వరదకు బుడమేరుకు 3గండ్లు పడి విజయవాడ ను ముంచెత్తడంతో అప్పటికప్పుడు అత్యవసరంగా యుద్ధప్రాతిపదికన భారీ వర్షాల్లో సైతం బుడమేరు గట్టుమీదనే ఉండి 3గండ్లను పూడ్చి విజయవాడకు వరదముంపును నివారించడం జరిగింది. ఐతే బుడమేరు వరద నుండి విజయవాడ నగరానికి శాశ్వత ప్రాతిపదికన ముంపును నివారించేందుకు, గతంలో పడిన ఈ 3గండ్లను కలుపుతూ రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నాం అని, దీని కోసం త్వరలోనే కాంక్రీట్ నిర్మాణ పనులు మొదలుపెట్టబోతున్నాం అని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. బుధవారం మైలవరం ఎమ్మెల్యే వసంతకృష్ణప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు,మరియు ప్రాజెక్టు ఇంజనీర్లతో కలసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే నిర్మాణ పనులు మొదలుపెట్టి, వర్షాకాలం సీజన్ మొదలయ్యేలోగా, జూన్ 10వ తేదీలోగా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఓకొలిక్కి తీసుకురావాలని, దీని కోసం అదనంగా యంత్ర సామాగ్రిని సమకూర్చుకోవాలని అధికారులను, ఏజెన్సీలను ఆదేశించారాయన. అదేవిధంగా విజయవాడను వరద ముంపునుండి శాశ్వతంగా రక్షించేందుకు బుడమేరు డైవర్షన్ కెనాల్ ను 37,500 క్యూసెక్కులకు పెంచేలా, పెండింగ్ పనులు పూర్తి చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. బుడమేరు వరద, ఎనికేపాడు మీదుగా కొల్లేరు, ఉప్పుటేరు నుండి సముద్రంలో కలిసేలా, డీపీఆర్ తయారీ దశలో ఉందని, బుడమేరు ఓల్డ్ ఛానెల్ కు సమాంతరంగా, మరొక కొత్త ఛానెల్ ను కూడా 20 వేల క్యూసెక్కుల సామర్ధ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం అని తెలిపారు.

# జూన్ మొదటి వారంలో బీచ్ ఫెస్టివల్

● మచిలీపట్నం బీచ్‌ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం ● 10 లక్షలకు పైగా హాజరయ్యే అవకాశాలు ● పర్యాటకులను ఆకర్షించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు ● ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో. సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే జూన్ మాసం మొదటి వారంలో 4 రోజులపాటు మసులా ఫెస్ట్ పేరుతో మంగినపూడి బీచ్ ఉత్సవాలను నిర్వహించుటకు వీలుగా అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం మంత్రి మంగినపూడి బీచ్ లోని ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తొలుత ప్రవేశ మార్గంలో ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక ఏర్పాటు చేస్తున్న స్వాగత తోరణాలను మంత్రి పరిశీలించారు. స్వయంగా తోరణాల వెల్డింగ్ పనులను చేసి అందరిని ఆశ్చర్యపరిచారు. తదుపరి మంత్రి అక్కడ థర్మాకోల్ తో తయారు చేస్తున్న గౌతమ బుద్ధుడు, ఆక్టోపస్, డాల్ఫిన్, ఎంద్రకాయ, నక్షత్ర చేప, వివిధ రకాల చేపలు, తాబేలు, శంఖము, తదితర సముద్ర జీవులు, పాండురంగ స్వామి ఆకారాలతో బొమ్మలను పరిశీలించారు. వచ్చే జూన్ మొదటి వారం ముసులా ఫెస్ట్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి అధికారులను, ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. బీచ్ లో ప్రధాన రహదారి వెడల్పు చేసి మధ్యలో ఒక కూడలి ఏర్పాటు చేసి అక్కడి నుండి హెలిపాడ్ వరకు రహదారి నిర్మించాలని సూచించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బీచ్ ఉత్సవాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఫిలిం ఆర్ట్ డైరెక్టర్ రమణ వంకను పిలిపించామని, వారి ఆధ్వర్యంలో అమరావతికి ముఖద్వారంగా ఉండేలా ప్రవేశ మార్గంలో స్వాగత తోరణాలు, అసెంబ్లీ టవర్ తలపించే విధంగా రూపాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతంగా మచిలీపట్నం బీచ్ ను తీర్చిదిద్దుతామన్నారు. మన రాష్ట్రం తో పాటు చుట్టుపక్కల పరిసరాల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా కలంకారి, బందరు లడ్డు, హల్వా, బంగారు నగలు, డాల్ఫిన్, వివిధ రకాల చేపల ఆకృతులతో థర్మాకోల్ బొమ్మలు రూపొందిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా జాతీయ క్రీడలైన బీచ్ కబడ్డీ, కయా కింగ్ జల క్రీడలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ క్రీడల్లో 2,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. ఇవి కాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచే పారా గ్లైడింగ్, హెలికాప్టర్ రైడింగ్, నీటిలో నడిపే స్కూటర్లు, నీటిలో గ్లైడింగ్, స్కోవ డైవింగ్, మోటార్ స్పీడ్ బోట్లు తదితర సాహస క్రీడలు కూడా ఉంటాయన్నారు. అంతేకాకుండా ఉల్లాసం కోసం జెయింట్ వీల్స్, రకరకాల పూల ప్రదర్శన, మ్యూజికల్ ఫౌంటెన్ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల రుచికరమైన వంటకాల శాలలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉత్సవాలకు వచ్చే పర్యాటకులకు వినోదం కోసం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, ముఖ్యంగా ప్రముఖ సినీ కళాకారులు, సంగీత దర్శకులతో సంగీత విభావరి నిర్వహిస్తామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పర్యాటక శాఖ మంత్రిని ఆహ్వానిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ పథకం కింద 100 నుంచి 150 కోట్ల రూపాయలు రానున్నాయని, ఇందుకోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. దీని ఆధారంగా చేసుకుని పలు రకాల రిసార్టులు, హోటల్లు నెలకొల్పుటకు 800 నుంచి 1000 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందన్నారు. ఇదివరకు 2018లో మంగినపూడి బీచ్ ఉత్సవాలను మూడు రోజులపాటు నిర్వహించామని, 10 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీసు రెవెన్యూ పర్యాటక అధికారులతో సమన్వయం చేసుకొని ఎంతమంది వచ్చినా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## రుణాలు ఇచ్చేందుకు ముందుకొచ్చిన విదేశీ బ్యాంకులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజ్వాడ్, విశాఖ్ మెట్రో రైల్ ప్రాజెక్టుల్కు రుణాలు ఇచ్చేందుకు విదేశీ బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. బుధ్వారం ఫ్ల విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో ఏపీ మెట్రో ౖల్ కార్పొరేష్న్ ఎండీ రామ్కృష్ణారెడ్డి సమావేశమ్యారు. ఈ సమావేశానికి కేఎఫ్డబ్ల్యూ, ఏఎఫ్డీ, ఏడీబీ, ఎన్డీబీచ, ఏఐఐబీ, జైకా, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు హాజరయ్యారు. విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్లను ఆయా బ్యాంకుల ప్రతినిధులు పరిశీలించారు. విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్ట్ల్కు అయ్యే వ్యయంలో రూ.12వేల్ కోట్లు రుణం అవ్సం అవుతుంద్ని అంచ్నా వేస్తున్నారు. విశాఖ మెట్రోకు రూ.6100 కోట్లు, విజ్వాడ మెట్రోకు రూ.5900 కోట్లు రుణం స్మీకరించాల్ని నిర్ణయించారు. త్క్కువ వ్డీకి రుణాల ఇచ్చా బ్యాంకులతో మెట్రో కార్పొరేషన్ఎండీ సంప్రదింపులు జరువుతున్నారు. త్వరలో ఆయా బ్యాంకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోకూడా చర్చిస్తాయి. రెండు న్గరాల్లో మెట్రో ప్రాజెక్టుల్ను వేగంగా ముందుకు వెళ్లేందుకు ఏపీ మెట్రో రైల్ కార్పొరేష్న్ లిమిటెడ్ ప్రయత్నాలు చేస్తోంది. విశాఖ మెట్రోకు సంబంధించి గత నెల ఆరో తేదీన ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రీ బిడ్ నిర్వహించింది. ఈ సమావేశానికి హాజరైన మొత్తం 28 దేశీయ, విదేశీ కన్సల్టెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. వచ్చే మూడేళ్లలో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో భాగంగా వేగంగా అడుగులు వేస్తోంది. టెండర్ల ప్రక్రియ ఖరారు కాగానే ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల్ని కేంద్రం నుంచి తీసుకు రావాలని భావిస్తోంది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి కారిడార్‌లో 26 కిలోమీటర్లు మేర మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు.



# బీజేపీలో చేరిన జకియా ఖానమ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీకి రాజీనామా చేసిన శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన జకియా ఖానమ్ బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో ఆమె కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పురంధేశ్వరి.. కీలక కామెంట్స్ చేశారు. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అని.. పార్టీలో కుల మతాలకు తావు లేదని స్పష్టం చేశారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అని పేర్కొన్నారామె. శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు పురంధేశ్వరి. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ, విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు.మైనార్టీలకు బీజేపీలో మంచి స్థానం ఉంటుందని.. జకియా ఖానమ్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటుందన్నారు. జకియా ఖానమ్‌ను మనస్ఫూర్తిగా బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ లక్ష్యం అన్న పురంధేశ్వరి.. ఆ దిశగానే దేశానికి బీజేపీ సుపరిపాలన అందిస్తోందని చెప్పుకొచ్చారు. పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే భారత్ గట్టిగానే బుద్ధి చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దృఢమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. 2014 ముందు కళ్ళు మూసుకునే పరిస్థితి ఉండేదని.. 2014 తరువాత పరిస్థితులు మారాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలతో ప్రత్యర్థులు హడలిపోయారని చెప్పారామె. ఉగ్రస్థావరాలను టార్గెట్ చేసి దాడులు చేసిన భారత్ సైన్యం సామర్థ్యం అద్భుతం అని పురంధేశ్వరి కొనియాడారు. మన యుద్ధం ఉగ్రవాదులపై అనే సందేశం ప్రధాని ప్రపంచానికి తెలియజేశారన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు తర్ఫీదు ఇస్తుందని.. అందుకే మన యుద్ధం పాకిస్తాన్ పౌరులమీద కాకుండా.. ఉగ్రవాదులపై యుద్ధం చేశామన్నారు. బలమైన నాయకత్వం, సత్తా ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ప్రశంసించారామె. అటువంటి నాయకత్వాన్ని ప్రధాని మోదీ రూపంలో బీజేపీ ఈరోజు దేశానికి అందించిందని పురంధేశ్వరి చెప్పుకొచ్చారు.

## జూన్ 21న విశాఖపట్నంలో

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### హాజరుకానున్న ప్రధాని.. ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి.జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగనున్నాయి.ఈవేడుకులకుప్రధాన మంత్రి నరేంద్ర మోడి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సంబంధిత శాఖల అధికారులతో ప్రాథమికంగా సమీక్ష నిర్వహించారు.ప్రధానమంత్రి మోడి సూచనలతో 2014 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించగా 2015 జూన్ 21వ తేదీన మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రధాని మోడి చేతుల మీదుగా ప్రారంభించగా ఒకే వేదికపై 35,985 మంది యోగాసనాలు చేసి రెండు గిన్నిస్ రికార్డులు సాధించడం జరిగింది.ఇప్పటి వరకు 10 అంతర్జాతీయ యోగా దినోత్సవాలు నిర్వహించుకోవడమైంది.మే 2న ప్రధాని అమరావతికి వచ్చినవుడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విశాఖపట్నంలో నిర్వహించాలని ఆ వేడుకలకు తాను హాజరవుతానని సభా వేదిక నుండి ప్రకటించారు. అందుకు అనుగుణంగా జూన్ 21న విశాఖలో , అనే నినాదంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయనుంది.ఈ ఏడాది 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన తెచ్చేందుకు ఇప్పటికే మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా గత మార్చి 13 నుండి జూన్ 21 వరకు 100 రోజుల్లో 100 నగరాల్లో 100 ఆర్గనైజేషన్ల పేరిట గ్లోబల్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 నినాదంతో ప్రజల్లో యోగాపట్ల అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోంది.కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈశా ఫౌండేషన్,యోగా స్పోర్ట్స్ అసోసియేషన్, వివిధ విశ్వవిద్యాలయాలు తదితర సంస్థల భాగస్వామ్యంతో సుమారు 2లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.ముఖ్యంగా రానున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించి విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 29వ తేదీ నుండి 4 వారాల నాలుగు అంచల ప్రచార కార్యక్రమ కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనుంది.ఈనెల 29వ తేదీ నుండి మొదటి వారం రోజులు అన్ని జిల్లాల్లో జిల్లా స్థాయిలో యోగా అవగాహన ప్రచార కార్యక్రమాలు,జూన్ 5వ తేదీ నుండి వారం రోజుల పాటు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలోను,జూన్ 12 నుండి వారం రోజుల పాటు గ్రామ స్థాయిలోను,జూన్ 17 నుండి విద్యా సంస్థల స్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నుంది.

ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానుద్ మాట్లాడుతూ విశాఖలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని అన్నారు.ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబును ప్రభుత్వం నోడలు అధికారిగా నియమించిందని తెలిపారు.కావున ఇప్పటి నుండే ఏర్పాట్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.విశాఖపట్నం నగరంలోని వివిధ విద్యా సంస్థలకు చెందిన 8వ తరగతి మొదలు డిగ్రీ,పిజి చదివే విద్యార్థులు అందరినీ ఈకార్యక్రమంలో భాగస్వాము లను చేయాలని చెప్పారు.అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయుష్ మిషన్ ప్రతినిధులు, యోగా శిక్షకులు,యోగా స్పోర్ట్స్ అసోసియేషన్లు, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్లు,పిఇటిలు, స్పోర్ట్స్ కోచ్ లు,విశాఖలోని పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సిఎస్ విజయానంద్ సూచించారు.

ఈ సమావేశానికి ఢిల్లీ నుండి వర్చువల్ గా పాల్గొన్న కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో ఈవెంట్ మేనేజ్మెంట్ ను ఖరారు చేస్తామని, రెండు లక్షల టి షర్టులు, యోగా మ్యాట్లను రాష్ట్రానికి పంపనున్నట్టు చెప్పారు.ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు



అందిస్తామని స్పష్టం చేశారు.ఈసమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు నోడలు అధికారి యం.టి.కృష్ణబాబు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ ఈ వేడుకల్లో సుమారు రెండు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ త్వరలో ఈవెంట్ మేనేజ్మెంట్ ను ఖరారు చేయనుందని చెప్పారు.విశాఖలో ఈ ఈవెంట్ ను ఎక్కడ నిర్వహించాలనేది ఖరారు చేయాల్సి ఉందన్నారు.ఈసమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.అలాగే పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, విద్యా శాఖ కార్యదర్శి కె.శశిధర్,సిఆర్డిఏ కమీషనర్ కె.కన్నబాబు,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి వినయ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో టిడిపి

# మహానాడు నిర్వహణ

- ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు
- కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో
- మంత్రి నారా లోకేష్ సమావేశం



మంగళగిరిః కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరాలోగా చేనేత సహకార ఎన్నికలు

- త్వరలో హెల్త్ ఇన్స్యూరెన్స్ అమలు
- రూ.5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల చేస్తాం
- 3 నెలలకోసారి ఆప్కో ద్వారా చేనేత దుస్తుల కొనుగోలు
- ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట
- వారానికోసారి చేనేత దుస్తుల ధరించడంపై విస్తృత ప్రచారం
- సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగం
- రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేతలకు త్వరలో హెల్త్ ఇన్స్యూరెన్స్ అమలు చేయనున్నామన్నారు. చేనేతల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, చేనేత దుస్తుల అమ్మకాలు పెంచేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడలో ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్ లో రాష్ట్రంలో నలుమూలల నుంచి వచ్చిన నేతన్నలతో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సవిత బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె చేనేత రంగ అభివృద్ధికి సూచనలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతల అభివృద్ధికి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. నూతన డిజైన్ల తయారీలో శిక్షణ ఇస్తున్నామన్నారు. తయారైన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మినీ క్లస్టర్లు, మెగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం 92,724 మందికి రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నామన్నారు.

**దసరాలోగా సహకార సంఘ ఎన్నికలు**

చేనేత సహకార సంఘాల బలోపేతానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా సహకార సంఘ ఎన్నికలు నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం సమాయత్తమవుతోందన్నారు. దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటుతో పాటు నిద్రావస్థలో ఉన్న సంఘాలను క్రియాశీలకంగా పనిచేసేటట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**3 నెలలకోసారి ఆప్కో ద్వారా కొనుగోలు**

నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం నేతన్నల నుంచి ఆప్కో ద్వారా ఆరు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇకపై మూడు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు బకాయిలను కూడా విడతలవారీగా చెల్లించనున్నామన్నారు. త్రిఫ్ట్ పథకం కింద కేటాయించిన రూ.5 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు.

**ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట**

ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ పార్కుల్లో యూనిట్ల స్థాపనకు నేతన్నలకే పెద్దపీట వేస్తున్నామన్నారు. వర్క్ షెడ్ల ఏర్పాటుకు చేయూతనందిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో చేనేతలకు అదనంగా రూ.50 వేలు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ లో ఉన్న ఎన్.హెచ్.డి.ఎస్. రీజనల్ కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేసేలా సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. 90 శాతం సబ్సిడీతో ఆధునిక పనిముట్లు అందజేస్తామని, సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగమని మంత్రి సవిత తెలిపారు.

**వారానికోసారి చేనేత దుస్తుల ధరించడంపై ప్రచారం**

చేనేత అమ్మకాలు పెరిగేలా కూటమి ప్రభుత్వం రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలోనూ ఎగ్జిబిషన్లు ఏర్పాటుచేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. చేనేత దుస్తులకు మరింత ప్రాచుర్యం కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో ఓ నిర్ణయం తీసుకోనున్నాయన్నారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారంలో ఒకరోజు చేనేత దుస్తులు తప్పనిసరిగా ధరించేలా రెండు ప్రభుత్వాలు త్వరలో ఓ పిలువునివ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి నిధులు కేటాయింపు పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏపీ చేనేత రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన వీవర్స్ శాల మాదిరిగా అన్ని జిల్లాల్లోనూ వీవర్స్ శాలలు ఏర్పాటు చేసి కార్మికులకు చేతినిండా పని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో 2.50 లక్షల చేనేత కుటుంబాలు ఉన్నాయని వారి



సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. చేనేతలకు బడ్జెట్ లో కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ-కామర్స్ మాధ్యమంలో అమ్మకాలు జరపడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. నూతన డిజైన్ల కోసం స్థానిక చేనేత కార్మికుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. సంచార వాహనాల ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేనేత మరియు జౌళీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నిరంతరం పని కల్పించి మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు. చేనేత సహకార సంఘాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం చేనేత మరియు జౌళీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ను మంత్రి సవిత, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, అధికారులు సందర్శించారు. ధరలు, నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి, సెర్ప్ సీఈవో కరుణ, ఆప్కో వీసీ అండ్ ఎండీ ఎం.విశ్వ, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ అబద్దయ్య, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణి మృతిపై విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

### మంత్రి ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం ప్రభుత్వాసుపత్రిలో గర్భిణి తామ శిరీష(25) మృతిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, తగు చర్యలు తీసుకోవాలని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరిని ఆదేశించారు. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది, జరిగిన సంఘటనపై ఆరా తీసిన సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఏలూరు డిసిహెచ్ఎస్తో మాట్లాడారు. పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం(సిహెచ్సి)లో బుధవారం తెల్లవారు జామున గర్భిణి మృతి విషయంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ మరియు ప్రసూతి వైద్య నిపుణులు సకాలంలో స్పందించి వైద్యం అందించలేదని ప్రాథమిక విచారణలో తేలిందని ఏలూరు జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి(డిసిహెచ్ఎస్) ఉన్నతాధికారులకు తెలిపారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశించామని, వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని తేలితే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రాథమిక నివేదికను ఏలూరు జిల్లా కలెక్టర్ మరియు సెకండరీ హెల్త్ డైరెక్టర్ కు పంపామని నేడొక ప్రకటనలో తెలిపారు.

# లిక్కర్ కేసులో గోవిందప్ప బాలాజీ రిమాండ్

### ఏ1 కసిరెడ్డికి సన్నిహితుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ లిక్కర్ కేసులో గోవిందప్ప బాలాజీ రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. లిక్కర్ సిండికేట్‌లో గోవిందప్ప బాలాజీ సభ్యుడిగా ఉన్నారు. మద్యం ఆర్డర్ ఆఫ్ సప్లై, గుర్తింపు పొందిన బ్రాండ్లు నిలిపివేతలో గోవిందప్ప కీలకంగా వ్యవహరించారని సిట్ తేల్చింది. ప్రముఖ బ్రాండ్ల మద్యాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి కోట్ల రూపాయలు ఆర్జించాడని రిపోర్టులో పేర్కొన్నారు. డిస్టలరీస్ నుంచి ముడుపులు వసూలు చేసే వ్యవస్థలో కీలకంగా వ్యవరించారని తెలిపారు. డబ్బులు వసూలు చేయటానికి ఒక వ్యవస్థను సిద్ధం చేశారని.. ఈ కేసులో ఏ1 రాజ్ కసిరెడ్డికి గోవిందప్ప బాలాజీ సన్నిహితుడని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. కాగా.. లిక్కర్ స్కాంలో గోవిందప్ప బాలాజీని మంగళవారం మైసూర్‌లో సిట్ అధికారులు అదువులోకి తీసుకున్నారు. విజయవాడలో విచారించిన అనంతరం ఏసీబీ కోర్టులో ఆయనను హాజరుపర్చారు. ఈ కేసులో ఏ33గా బాలాజీ ఉన్నప్పటికీ కూడా వైసీపీ ప్రభుత్వంలో మద్యం పాలసీకి సంబంధించి కీలకంగా వ్యవహరించినట్లు నిర్ధారించారు. ప్రధానంగా రాజ్‌కసిరెడ్డికి గోవిందప్ప అత్యంత సన్నిహితుడిగా ఉన్నారని.. కసిరెడ్డి ఆదేశాల మేరకు గోవిందప్పకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు బాలాజీ గోవిందప్ప బాధ్యతలను పూర్తి తీసుకుని మద్యానికి సంబంధించి డిస్టలరీ కంపెనీల మార్పులు, కొత్తవారికి ఏ విధంగా డిస్టలరీ కంపెనీలు ఇవ్వాలి, వారి నుంచి ఏ విధంగా ముడుపులు తీసుకోవాలని, నెలవారి మామూళ్లు ఎవరెవరికి, ఏయే మార్గాల్లో అందజేయాలనే అంశాల్లో కూడా గోవిందప్ప పాత్ర ఉన్నట్లు నిర్ధారించారు. ఈ క్రమంలోనే దాదాపు మూడు రోజుల పాటు గాలించి మరీ నిన్న (మే 13) మైసూర్‌లో అదువులోకి తీసుకున్నారు. బుధవారం ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చారు.

# సిట్ విచారణలో అనూహ్య పరిణామం

### ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలు అధికారుల ముందు విచారణకు హాజరు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారుల విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న వీరిద్దరు సిట్ అధికారుల ముందు హాజరయ్యారు. వారిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వీరిద్దరూ కీలకంగా వ్యవహరించారు. మొత్తం సీఎంవో, జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వీరి ఆదేశాలు లేకుండా చివరకు ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా లోపలికి వెళ్లలేని పరిస్థితి. వీరు ఆదేశిస్తేనే నియోజకవర్గాల్లో పనులు చేయాల్సిను దుస్థితి ఏర్పడిందని ఎంతో మంది ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేసిన పరిస్థితులు ఉన్నాయి.

ఈ క్రమంలో మద్యం స్కాంలో కీలకంగా వ్యవహరించిన పాత్రధారి, సూత్రధారి కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని అరెస్ట్ చేసిన తర్వాత సిట్ అధికారులు దర్యాప్తును మరింత వేగవంతం చేశారు. ప్రధానంగా ఈ కేసులో ఇప్పటికే సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణుక్య, దిలీప్ మొత్తం నలుగురిని అదువులోకి తీసుకున్నారు. అలాగే నిన్న ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన గోవిందప్ప బాలాజీని అరెస్ట్ చేసి విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో అనూహ్యంగా కోర్టులో ఓ పక్క గోవిందప్ప బాలాజీ విచారణ జరుగుతున్న సమయంలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి విజయవాడలోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు.

గత కొన్ని రోజులుగా వారిని అరెస్ట్ చేసేందుకు సిట్ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. తమకున్న పలుకుబడితో సిట్ అధికారులకు దొరక్కుండా వీరిద్దరు తప్పించుకుని తిరిగారు. సుప్రీం కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో మే 16 వరకు కూడా వారిద్దరిపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు చెప్పడంతో పాటు, విచారణకు సహకరించాలని ఇద్దరికి సుప్రీం ధర్మాసనం సూచించింది. సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈరోజు (బుధవారం) ప్రముఖ న్యాయవాది మన్మధరావును తీసుకుని నేరుగా సిట్ కార్యాలయానికి వచ్చారు. దాదావు గంట పాటు న్యాయవాది సమక్షంలో విచారణ జరిగింది. మద్యం పాలసీ రూపకల్పన దగ్గర నుంచి ఎవరి ఆదేశాలతో ఇదంతా చేశారు.. ఎవరి నుంచి కీలక ఆదేశాలు వచ్చాయి అనే దాని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారనే ఉత్కంఠ నెలకొంది. వీరిద్దరు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం అవసరమైతే మరి కొంతమందిని విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏపీలో రెన్యూ సంస్థ రూ.22,000 కోట్ల పెట్టుబడులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ క్లాంప్లెక్స్ అనంతపురం జిల్లాలో ఏర్పాటు కానుంది. గుంతకల్లు బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ.22వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ నెల 16న మంత్రి లోకేశ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. తొలిదశలో 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ యూనిట్లపై రూ.7వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో సామర్థ్యంపెంచనుంది.

# చెరువుల్లో మట్టి పొలాలకు.. ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు!

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. చెరువులు, జలాశయాల నుంచి పూడిక మట్టిని తరలించుకునేందుకు అవకాశం ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి వనరులు మరమ్మత్తులకు సంబంధించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. చెరువులతో పాటు కాలువల్లో మట్టి, పూడిక తీయాలని నిర్ణయించింది.

అయితే ఆ మట్టిని రైతులు తమ సొంత పొలాలకు తరలించేందుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రైతులు సొంత ఖర్చుతో కూడిక తీసుకుని ఆ మట్టిని వినియోగించుకోవచ్చు. దీనికి సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుంచి అనుమతులు తీసుకోవాలి. చెరువులు, జల వనరుల గట్లపై ఈ పూడిక తీసిన మట్టిని నిల్వ చేయకూడదు. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. మట్టి అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి
- గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటికి శాశ్వత పరిష్కారానికి అడుగులు
- సుండుపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా
- అడుగడుగునా.. చమర్తి జగన్ రాజుకు జననీరాజనం
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్; రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నాయనీ, అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సారథ్యంలో ప్రజా సంక్షేమానికి తనదైన శైలిలో బాటలు వేస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం రాజంపేట నియోజకవర్గ కేంద్రమైన సుండుపల్లి మండలం రాయవరం గ్రామపంచాయతీ జంగంపల్లి నందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా వేసవిలో గుక్కెడు త్రాగునీటి కోసం అలమటిస్తున్న రాయవరం గ్రామీణ ప్రాంతాల ప్రజల కోరిక మేరకు అడిగిన వెంటనే కాదనకుండా త్రాగునీటి బోర్లు వేసి శాశ్వత పరిష్కార దిశగా అడుగులు పడుతున్నాయి. ఒకవైవు సంక్షేమానికి.. ప్రాధాన్యత ఇస్తూనే మరోవైవు పాడి రైతుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం హర్షనీయమని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

మండల కేంద్రమైన సుండుపల్లి మండలంలో బుధవారం పర్యటించిన పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు గ్రామ ప్రజలు అడుగడుగునా..



జననీరాజనంతో ఘన స్వాగతం పలికారు. ఒకవైవు గ్రామంలో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పర్యటిస్తూనే.. మరోవైవు సామాన్య ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. జగన్ రాజు పై ఉన్నటువంటి అభిమానంతో కేరింతల వేస్తూ.. గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందని ప్రజలనుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల టిడిపి అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
గురువారం
15 మే 2025



సంపాదకీయం
editpage@suryaa.com

## క్రికెట్ యోధుడి వీడ్కోలు!

విరాట్ కోహ్లీ అనే పేరు విన్నపుడే కోట్లాది భారతీయుల గుండెల్లో ఒక ప్రత్యేక స్పందన కలుగుతుంది. అతడు కేవలం క్రికెటర్ కాదు, ఒక భావోద్వేగం, ఒక ఉద్యమం, ఒక దేశం గర్వించే నాయకుడు. మే 12, 2025 %-% ఈ తేదీ భారత క్రికెట్ చరిత్రలో మరచిపోలేని రోజుగా నిలిచిపోతుంది. ఎందుకంటే అదే రోజు విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ క్రికెట్ జీవితానికి ముగింపు పలికాడు. ఈ ప్రకటనే దేశాన్ని విషాదంలో ముంచింది. ఎందుకంటే అతను ఆటను వీడటం అనేది కేవలం ఒక ఆటగాడి ప్రస్థానానికి చివరి ఘట్టం కాదు. అది ఒక శకం ముగియడమే. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో కోహ్లీ పోస్ట్ చేసిన ఓ నాలుగు నిమిషాల వీడియో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది అభిమానుల గుండెలను కదిలించింది. వీడియోలో కోహ్లీ చెప్పిన ప్రతి మాటలో భావోద్వేగం ఒలికింది. “ఇప్పుడు నా గుండె నిండుగా ఉంది. కానీ కాలం తన పని చేసు కుంటుంది. నేను ఇప్పుడు ఆటకు వీడ్కోలు చెబుతున్నాను. భారత జెండాను నా గుండెలో ఎప్పటికీ ధరిస్తాను,” అంటూ మాట్లాడిన అతని కన్నీటి ముక్కలు, అతడి మాటల వెనుక ఉన్న బాధ ప్రతి ఒక్కరికీ గుండెను తాకింది.

విరాట్ ఆటగాడిగా భారత జట్టులో ప్రవేశించినప్పుడు ఎవ్వరికీ తెలియదు బీ ఈ కుర్రాడు ఒక దేశాన్ని ఎలా మార్చబోతున్నాడో. 2008లో తన అరంగేట్రంతో మొదలైన ఈ ప్రయాణం, ప్రతి దశలో ఓ యోధుని కథగా నిలిచింది. టెస్ట్ క్రికెట్లో అగ్రస్థానాల్లో నిలిచే ప్రయత్నాలు, వన్డేల్లో శతకాల సునామీ, టీ20ల్లో ఊహించని ఫినిషింగ్లు బీఇవన్నీ కోహ్లీ అద్భుత పయనానికి చిహ్నాలు. . అతని ఆటే కాదు, అతని నడక, అతని కళ్ళలో ఉన్న ఆత్మవిశ్వాసం, ప్రతి పరుగు వెనుక ఉన్న పట్టుదల బీఇవన్నీ ఒక క్రికెట్ తరం ఎలా ఉండాలో సూచించిన పాఠాలుగా మారాయి.

విరాట్ ఆటలో చూపిన జిజ్ఞాస, శ్రమతో పాటు అతని నాయకత్వం భారత జట్టును ఒక కొత్త దారిలో నడిపించింది. ధోనీ తర్వాత కెప్టెన్గా బాధ్యతలు చేపట్టినప్పుడు అతనిపై ఉన్న ఒత్తిడి అపారంగా ఉండేది. కానీ అతను ఆ ఒత్తిడిని శక్తిగా మార్చుకుని, భారత క్రికెట్ను టెస్టుల్లో నెంబర్ వన్గా నిలిపాడు. విదేశాల్లో గెలుపు సాధ్యం కాదన్న అపోహను చెదిపేసి, ఆస్ట్రేలియాలో రెండు టెస్ట్ సిరీస్లు గెలిచే స్థాయికి జట్టును తీసుకెళ్లాడు. అతని నాయకత్వంలో ఫిట్నెస్కు ప్రాధాన్యం పెరిగింది. కోహ్లీ తీసుకొచ్చిన యో-యో టెస్టు మార్పులతోనే భారత జట్టు పూర్తిగా ఒక యుద్ధ బలగంలా మారింది.

విరాట్ అనేది కేవలం ఓ ఆటగాడి పేరు కాదు. అతడి జీవితం, పాఠాలు, విజయం వెనుక ఉన్న త్యాగాలు %-% ఇవన్నీ ఎంతో మందికి ప్రేరణగా నిలిచాయి. ఆటలో ఓటములనూ, విమర్శలనూ కూడా ఓ విలువైన పాఠంగా తీసుకున్న కోహ్లీ, ప్రతి దశలో ఓ కొత్త శక్తిని కనబరిచాడు.అనుష్క శర్మ అతని జీవిత భాగస్వామిగా మారిన తర్వాత కోహ్లీ జీవితంలో స్థిరత, మానసిక ధైర్యం మరింత పెరిగింది. శ్రీలంకతో మొదటి సిరీస్లో పెద్దగా ఆకట్టుకోలేకపోయినా, తరువాతి వరుస సిరీస్లో తన ఆటతీరు మెరుగుపరచుకుంటూ అన్ని ఫార్మాట్లలో నిలదొక్కుకున్నాడు.

వీరత్వం అంటే ఏంటో విరాట్ జీవితం ద్వారా నేర్చుకోవచ్చు. తన తండ్రి మరణించిన తరువాతే అండర్-19 మ్యాచ్ ఆడేందుకు బయలుదేరిన అతని ఆత్మనిబ్బరం ఎవరికైనా స్ఫూర్తిదాయకం. అప్పుడు నుంచి జీవితంలో ఎంతటి ఒత్తిడులు ఎదురైనా ఆటకు న్యాయం చేయాలన్న తపన అతనిలో కొరవడ లేదు. తను జట్టుకు తీసుకొచ్చిన ఫిట్నెస్ సంస్కృతి, ఆటతీరు పట్ల గౌరవం, గెలవాలన్న తపన – ఇవన్నీ భారత క్రికెట్ను పూర్తిగా కొత్త దిశగా నడిపించాయి. ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ గెలవడం అనేది ఊహించని ఘనతగా నిలిచింది. దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ వంటి దేశాలలోనూ పోటీపడగలిగే స్థాయికి భారత జట్టును తీసుకెళ్లాడు. అతడి నాయకత్వం వల్ల యువ ఆటగాళ్లకు కొత్త ఉత్సాహం, కొత్త ఆత్మవిశ్వాసం కలుగుతుంది. రోహిత్, రాహుల్, బుమ్రా, షమీ, శ్రేయస్ వంటి ఆటగాళ్లు అతడి ప్రభావంతో ఎదిగారు. అతడి సలహాలు, ఆయన చూపిన తపన, ఫీల్డ్లో చూపిన జాగ్రత్త, సమయస్ఫూర్తి – ఇవన్నీ వారి ఆటలో ప్రత్యక్షంగా ప్రతిబింబించాయి.

కోహ్లీ ఆటలో ఉన్న అద్భుతం ఏమిటంటే, అతను ఎదురైన ప్రతి విమర్శను ఒక సందేశంగా తీసుకుని, మరింత బలంగా తిరిగి వచ్చేవాడు. అతడి ఫామ్ నష్టపోయినప్పుడల్లా దేశవ్యాప్తంగా విమర్శల తుఫాను ఎగిసిపడినా, అతడు ధైర్యంగా తన వంతు శ్రమ చేసి, మరింత గొప్ప ఆటగాడిగా తిరిగి వచ్చేవాడు. ఆ మానసిక బలమే అతడిని విశిష్ట స్థాయికి తీసుకెళ్లింది. కోహ్లీ దూకుడును విమర్శించిన వారు, ఆ దూకుడు సాధించిన విజయాలను చూసి ఆశ్చర్యపోయారు. అతడి భవిష్యత్ పాత్రపై అనేక ఊహాగానాలు వస్తున్నా, అభిమానులు మాత్రం కోహ్లీని మళ్లీ ఏదో రూపంలో మైదానంలో చూడాలని కోరుకుంటున్నారు. అతను మెంటార్గా, కోచ్గా, లేదా క్రికెట్ పాలకుడిగా జట్టులోకి వస్తేం అది దేశానికి మరో వరం. ఎందుకంటే విరాట్ ఆటలాగే అతడి వ్యూహాలు, అతడి జ్ఞానం కూడా అత్యుత్తమం. అతడి అనుభవాన్ని పక్కన పెట్టే అవకాశం భారత్కి ఉండదు. దేశంలో తండ్రులుగా ఉన్నవారు తమ పిల్లలకి స్ఫూర్తిగా కోహ్లీని చూపించగలుగుతారు. ఎందుకంటే ఆటలో విజయం మాత్రమే కాదు నిజాయితీ, శ్రమ, పట్టుదల అన్నీ కోహ్లీ జీవితంలో ప్రత్యక్ష ఉదాహరణలుగా నిలిచాయి.

కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటన వెలువడిన వెంటనే దేశం మొత్తం ఒక్కసారి ఆగినట్టు అయింది. టీవీ ఛానెల్స్ కోహ్లీ విజయాల వీడియోలతో నిండిపోయాయి. ఆ యూట్యూబ్ వీడియోల మీద కోట్ల సంఖ్యలో వ్యూస్ వచ్చాయి. ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ అన్నీ ‘ధన్యవాదాలు కోహ్లీ’ అనే హ్యాష్ట్యాగ్లతో మధుర జ్ఞాపకాల్ని పంచుకున్నాయి. మాజీ ఆటగాళ్ల నుండి, రాజకీయ నాయకుల దాకా ప్రతి ఒక్కరూ అతడిపై గౌరవాన్ని, అభిమానం వ్యక్తపరిచారు. ఒకే మాట అందరి నోట “కోహ్లీ గెలిచాడు, గెలిపించాడు, గర్వపడేలా చేశాడు.”ఈ వీడ్కోలు ఒక శకానికే స్ఫూర్తి కూడా!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## కాల్పుల విరమణ: వ్యూహంతోనా... ఒత్తిడితోనా?

■ ఉగ్రవాద స్థావరాలపై సంచలనాత్మక ప్రతీకార చర్య ఆపరేషన్ సిందూర్ ■ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కటైన తీరు ■ ప్రతి భారతీయుడి గుండెచప్పుడులో ఉగ్రవాదాన్ని అణిచివేయాలనే ఆకాంక్ష ■ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర ఉందన్న ఊహాగానాలకు ఊపునిచ్చిన ట్రంప్ ■ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే పాకిస్తాన్‌పై కఠిన పరిణామాలకు సిద్ధంగా ఉండాలన్న ప్రధానికి మద్దతు




ననుబోలు రాజశేఖర్
8330969808

పహల్గాం ఉగ్రదాడి భారతదేశ ప్రజల హృదయాలను తీవ్రంగా గాయపరిచింది. అమాయకులైన పర్యాటకులను మతం పేరు అడిగి మరీ చంపిన విధానాన్ని దేశం జీర్ణించుకోలేకపోయింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు, ఆవేదనలు వెల్లువిరిసాయి. ఈ దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద స్థావరాలపై సంచలనాత్మక ప్రతీకార చర్యగా నిలిచింది. శత్రు శిబిరాల్లో వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడం ద్వారా భారత సైన్యం తమ నిపుణతను, ధైర్యాన్ని మరోసారి నిరూపించింది. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే క్రమంలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కటైన తీరు, రాజకీయాలను వీడి ఏకమైన నాయకుల ప్రవర్తన, ప్రతి భారతీయుడి గుండెచప్పుడులో ఉగ్రవాదాన్ని అణిచివేయాలనే ఆకాంక్ష, అన్ని కలిసి దేశంలో జాతీయ చైతన్యాన్ని రగిలించాయి.

కానీ, పరిస్థితి ఇక్కడితో ఆగలేదు. సరిహద్దుల్లో పాకిస్తాన్ కాల్పులకు తెరలేపింది. పాకిస్తాన్ ప్రతీ ఒక్క దాడికి భారత సైన్యం అనూహ్య ధైర్యంతో, సమర్థవంతంగా బదులిచ్చింది. ఈ పరిణామాల వల్ల రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉద్ధృత స్థాయికి చేరాయి. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే, రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధం తప్పదేమోననే భావన అంతర్జాతీయంగా వెల్లువిరిసింది. ప్రపంచంలోని అగ్రదేశాలన్నీ భారత్ %-% పాకిస్తాన్ల మధ్య నెలకొన్న ఈ ఉద్రిక్తతలు ఎంతవరకు వెళతాయోనని ఆందోళన చెందాయి. ఇటువంటి ఉద్విగ్న వాతావరణంలో “కాల్పుల విరమణ” అనే ప్రకటన ఒక్కసారిగా వినిపించడం దేశ ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇది భారత్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి స్పందనగా వచ్చిన ఫలితమా? అనే సందేహాలు, అనుమానాలు దేశ మొత్తం విస్తరించాయి. దేశ ప్రజలలో నెలకొన్న ఈ సందేహాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్వీట్ మరింత బలపరిచింది. ఆయన ట్వీట్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర ఉందన్న ఊహాగానాలకు ఊపునిచ్చింది. అమెరికా దేశాధినేత ఈ పరిణామాల్లో భాగం కావడం అనుమానాలకు తావిస్తోందని విశ్లేషకుల అభిప్రాయపడ్డారు.

ఈ క్రమంలో 2025 మే 12న, భారత్ మరియు పాకిస్తాన్ మధ్య డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (%ఞ+మీ%) స్థాయిలో హాట్లైన్ ద్వారా కీలక చర్చలు జరిగాయి. ఈ చర్చలలో ప్రధానంగా చర్చించబడిన అంశాలు, పూర్తి కాల్పుల విరమణ: లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద రెండు దేశాలు కాల్పులు జరగకుండా పరస్పర అంగీకారానికి వచ్చాయి. సైనికుల తగ్గింపు: సరిహద్దు మరియు ముందస్తు ప్రాంతాలలో సైనికుల సంఖ్యను తగ్గించే చర్యలను వెంటనే పరిగణించేందుకు అంగీకరించారు. శాంతి మరియు స్థిరత్వం: పరస్పర శాంతి మరియు స్థిరత్వాన్ని కాపాడేందుకు, ఎటువంటి శత్రుత్వ చర్యలు లేకుండా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ చర్చలు, 2025 మే 10న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందాన్ని కొనసాగించేందుకు మరియు సరిహద్దు ప్రాంతాలలో శాంతిని పునరుద్ధరించేందుకు కీలకంగా ఉన్నాయి. అయితే, ఈ డీజీఎంఓల చర్చల తర్వాత కొన్ని గంటల్లోనే, లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద కాల్పులు జరిగాయనే వార్తలు కొన్ని వచ్చాయి. భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘించిందని ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను పాకిస్తాన్ ఖండించింది. ప్రస్తుతం పరిస్థితి సున్నితంగా ఉంది, మరియు రెండు దేశాలు పరస్పరం శాంతిని కాపాడేందుకు చర్చలు కొనసాగిస్తున్నాయి. ఈ చర్చలు మొదటి దశ మాత్రమే.

భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన చర్చలు, రెండు దేశాల మధ్య మారుతున్న దృక్పథానికి సంకేతంగా భావించవచ్చు. ఈ చర్చలు ఒక సానుకూల సంకేతంగా కనిపిస్తున్నా, వీటి వెనక దాగిన మౌలిక ఉద్దేశ్యం ఏమిటో స్పష్టంగా తెలియడం లేదు. యుద్ధ వాతావరణం నుండి చర్చల దశకు జరిగిన ఈ మార్పు ఒక ఊరట నిచ్చే అంశమే. అయితే, ఈ మార్పు తాత్కాలిక శాంతికి సంకేతమా? లేక దీర్ఘకాలిక సుస్థిరతకు మార్గనిర్దేశమా? అనే ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉంది. ఇక్కడే మన భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2025 మే 12న జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇటీవల పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించారు. ఆ దాడిలో అమాయక ప్రజల ప్రాణాలు పోవడం దేశాన్ని కలిచివేసిందని పేర్కొన్నారు. దానికి ప్రతిగా భారత్ చేపట్టిన “ఆపరేషన్ సిందూర్” విజయవంతమైందని, భారతదేశ సైనికుల వీరత్వానికి నిదర్శనమని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని, భవిష్యత్తులో కూడా దేశ భద్రతకు భంగం కలిగించే శక్తులపై భారత్ తగిన తీరులో స్పందిస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే పాకిస్తాన్ కఠిన పరిణామాలకు సిద్ధంగా ఉండాలని మోదీ స్పష్టంగా హెచ్చరించారు. శాంతి కోసం మన ప్రయత్నం కొనసాగుతుంది, కానీ దేశ భద్రతకు భంగం కలిగించే ఎవ్వరినీ విడిచిపెట్టం అనే నరేంద్ర మోడీ గారి సందేశం, ఒక వైపు శాంతికి మద్దతు ఇస్తూనే మరోవైపు దేశ రక్షణ విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గబోమనే సంకేతాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. శాంతికి మద్దతు, భద్రత విషయంలో రాజీ లేదు అనే ప్రధాని సందేశం మలిదశ చర్చలకు గట్టి పునాది వేసిందని చెప్పవచ్చు.

ఈ మొత్తం పరిణామాలను సమగ్రంగా విశ్లేషిస్తే, కాల్పుల విరమణ వెనక వ్యూహాత్మక స్పష్టత ఉందా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి లోబడి తీసుకున్న తాత్కాలిక నిర్ణయమా? అనే సందేహం ప్రజల మనసుల్లో ఇంకా మిగిలే ఉంది. శాంతి అత్యవసరం అయినా, అది స్థిరంగా నిలవాలంటే స్పష్టమైన దిశా నిర్దేశం, బలమైన కార్యాచరణ అవసరం. శాంతి పేరుతో మౌనంగా తల వంచడం భవిష్యత్కి ప్రమాదకరంగా మారవచ్చు. శాశ్వత శాంతికి ధైర్యవంతమైన నిర్ణయాలు, ప్రజల రక్షణను కేంద్రీకరించిన వ్యూహం అవసరం. ప్రపంచ ఒత్తడుల కంటే దేశ భద్రతే ప్రథమ లక్ష్యం కావాలి. యుద్ధం ఉపశమనం ఇవ్వదు, కానీ శాంతి నిలబడాలంటే దానిని భంగం చేసే శక్తులకు భయం కలిగించే సామర్థ్యం మనకు ఉండాలి. బలహీన దేశాల శాంతి ఎప్పుడూ దాడుల అంచులపై నడిచిందని,శాంతి కోసం మూల్యం చెల్లించాల్సి వచ్చిందని చరిత్ర చెబుతుంది. అందుకే, శాంతిని మాటలతో కాదు, శక్తితో రక్షించాలి. శత్రువు మనపై దాడికి ముందు పదిమేరలు ఆలోచించాలంటే, మన దగ్గర అగ్ని పేటిక ఉందనే భయం ఉండాలి ం అది అణ్వాయుధం కావచ్చు, అధునాతన సైనిక శక్తి కావచ్చు, అంతర్జాతీయ మద్దతు కావచ్చు. కనికరం లేకుండా ఉగ్రవాద దేశాలకు ఇవ్వవలసిన సందేశం ఒకటే: “మన దేశాన్ని తాకడమంటే చితిమంటకు ఆహ్వానం” పలకడమని. జై భరతమాత.

## మళ్ళీ పతనమవుతున్న రూపాయి!

■ దేశాల మధ్య రాజకీయంగా, సైనికంగా ఉద్రిక్తత ■ ఆర్థిక వ్యవస్థపై ఎప్పటికప్పుడు ప్రభావం ■ ఆర్థిక అస్థిరతలు, పెట్టుబడిదారుల నమ్మక లోపం ■ రూపాయి డాలర్‌తో పోల్చి న ప్రపంచ ఆర్థిక వర్గాల్లో ఆందోళన ■ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలను మరింత దెబ్బతీస్తుంది



తేజస్వి
హైదరాబాద్

భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ఎప్పటికప్పుడు ప్రభావం చూపే అంశాలలో ప్రధానమైనది భారత-పాకిస్తాన్ సంబంధాలు. ఈ రెండు దేశాల మధ్య రాజకీయంగా, సైనికంగా ఉద్రిక్తత పెరిగిన ప్రతీసారీ రూపాయి విలువ మీద తీవ్రమైన ప్రభావం పడుతోంది. ఇప్పుడు, మళ్లీ ఒక అసాధారణమైన పరిస్థితి భారతదేశం ఎదుర్కొంటోంది. పాకిస్తాన్‌తో యుద్ధం, అది కేవలం సరిహద్దు ఘర్షణ కాదు, సూటిగా యుద్ధం వాతావరణంగా మారింది. ఈ నేపథ్యంలో మన రూపాయి ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కొంటోంది అనే దానిపై లోతుగా విశ్లేషించాలి.

2025 మే 10న ప్రారంభమైన యుద్ధ ప్రక్రియల తర్వాత, రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. వాస్తవానికి, మే 12 నాటికి రూపాయి డాలర్‌తో పోల్చితే ₹85.60 వరకు పడిపోవడం ప్రపంచ ఆర్థిక వర్గాల్లో ఆందోళన కలిగించింది. 2024 చివర్లో ₹82.50 వద్ద ఉన్న రూపాయి, మూడే నెలల్లో ఈ స్థాయికి చేరుకోవడం ఒక ఘాటైన సంకేతం. యుద్ధం వల్ల ఏర్పడే ఆర్థిక అస్థిరతలు, పెట్టుబడిదారుల నమ్మక లోపం, చమురు ధరల పెరుగుదల బీఇవన్నీ రూపాయిపై ఒత్తిడిగా మారుతున్నాయి.ఇది మొదటిసారి కాదు రూపాయి విలువ యుద్ధ వాతావరణంలో పడిపోతుండటం. 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో కూడా రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. ఆ సమయంలో ₹42 నుండి ₹45కి రూపాయి పడిపోవడం జరిగింది. 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్ సమయంలో కూడా రూపాయి మారక రేటు తారుమారు అయినట్లు ఆర్థిక విశ్లేషకులు గుర్తించారు.కానీ ఈసారి పరిస్థితి మునుపటిలా లేదు. ఇప్పటి రూపాయి పతనం పెద్ద ఎత్తున ఉంది. కారణం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంతర్రాష్ట్ర ఉద్రిక్తతలతో ఇప్పటికే ఒత్తిడిలో ఉంది. ఈ సందర్భంలో భారత-పాకిస్తాన్ యుద్ధం ఏర్పడడంతో రూపాయి పతనం మరింత వేగంగా జరుగుతోంది.

యుద్ధం మొదలైన తొలి మూడు రోజుల్లోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుండి ₹12,000 కోట్లకు పైగా వెనక్కు తీసుకున్నారని రిపోర్టులు చెబుతున్నాయి. దీని కారణంగా రూపాయిపై డిమాండ్ తగ్గి, సరఫరా పెరిగింది. ఈ అసమతుల్యత వల్ల రూపాయి విలువ మరింత తగ్గింది.భారతదేశం అత్యధికంగా ముడి చమురును దిగుమతి చేసుకునే దేశం. ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు యుద్ధ భయంతో 95 డాలర్లు బ్యారెల్‌కు పైగా పెరిగాయి. రూపాయి పతనానికి ఇది మరో కీలక కారణం. చమురు ధరలు పెరిగితే దిగుమతుల ఖర్చు పెరుగుతుంది, దాంతో విదేశీ మారకద్రవ్యాన్ని ఎక్కువగా వాడాల్సి వస్తుంది , ఇది రూపాయిపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుంది.

బాండ్లు, స్టాక్ మార్కెట్లు, బంగారం ధరలు బీ అన్నిటిలోనూ తీవ్ర మార్పులు కనిపిస్తున్నాయి. స్టాక్ మార్కెట్లు పతనమవుతున్న సమయంలో బంగారం ధరలు పెరుగుతాయి, ఎందుకంటే బంగారం సురక్షిత పెట్టుబడి. కానీ బంగారం దిగుమతులకు డాలర్లు అవసరం, ఇది తిరిగి రూపాయిపై ఒత్తిడిని పెంచుతుంది. ఇలా యుద్ధ వాతావరణం అనేక మార్గాల్లో రూపాయి పతనాన్ని పెంచుతోంది.

రూపాయి విలువ తగ్గిపోతున్న ప్రతిసారీ, ఆర్ బి ఐ సిస్టమ్‌లోకి డాలర్లను ప్రవేశపెట్టి రూపాయిని నిలబెట్టేందుకు ప్రయత్నిస్తుంది. ఇది మార్కెట్ ఇంటర్వెన్షన్ అనే విధానంగా పిలవబడుతుంది. ఆర్ బి ఐ తన విదేశీ మారకద్రవ్య నిల్వల నుండి డాలర్లను అమ్మి, మార్కెట్‌లో డాలర్ సరఫరాను పెంచుతుంది. దాంతో డాలర్ ధర తగ్గి, రూపాయి విలువ కొంత స్థిరమవుతుంది.అయితే ఈ చర్య ఎప్పటికీ కొనసాగించలేం. ఎందుకంటే ఆర్ బి ఐ చేతిలో ఉన్న ఫారెక్స్ రిజర్వ్ పరిమితంగానే ఉంటుంది. ప్రస్తుతం భారత్‌కి దాదాపు 580 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయి. కానీ రోజుకు కొన్ని బిలియన్ల డాలర్లు ఇలానే ఖర్చవుతుంటే, దీన్ని నిలబెట్టడం అసాధ్యమవుతుంది.ఆర్ బి ఐ మరో విధంగా రూపీ బాండ్లు విడుదల చేసి, అంతర్జాతీయ పెట్టుబడిదారుల నుంచి డబ్బును ఆకర్షించేందుకు ప్రయత్నిస్తుంది. అలాగే రూపీ హెడ్జింగ్ అనే విధానం ద్వారా విదేశీ కరెన్సీ మార్పిడిలో వచ్చే నష్టాలను తగ్గించడానికి పథకాలు అమలు చేస్తోంది.

భారతదేశం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే దేశం. ముఖ్యంగా ముడి చమురు, గోధుమ, అల్యూమినియం, పామాయిల్ వంటి అనేక ముడి సరుకులను దిగుమతి చేసుకుంటుంది. యుద్ధ సమయంలో గ్లోబల్ సప్లై చైన్ తీవ్రంగా దెబ్బతింటుంది. అందుకే ఈ ముడి సరుకుల ధరలు అధికమవుతాయి.భారతదేశం రోజుకు సగటున 4.5 మిలియన్ బ్యారెల్స్ చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒక్కో డాలర్ ధర పెరగడం అంటే రోజుకు ప్రభుత్వానికి 4.5 మిలియన్ డాలర్లు అదనపు ఖర్చు. ఇది నెలకి దాదాపు ₹1,200 కోట్లకుపైగా. ఈ అదనపు ఖర్చును ప్రభుత్వం డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది, అది దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలను మరింత దెబ్బతీస్తుంది. ఇది రూపాయిపై ఒత్తిడిని పెంచుతుంది.

ఇప్పుడు భారతదేశానికి పెరిగిన దిగుమతి ఖర్చుల మధ్యలో ఎగుమతుల విలువ స్థిరంగా ఉండడం లేదా తగ్గిపోవడం వల్ల, కరెంట్ అకౌంట్ డెఫిసిట్ (సి ఏ డి) పెరిగే ప్రమాదం ఉంది. ఇది దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపడంతో పాటు రూపాయి పతనానికి మరో కారణంగా మారుతుంది. ఇప్పటికే సిఏ డి 2.4% వద్ద ఉండగా, ఇది 3% దాటితే మార్కెట్‌లో తీవ్ర ప్రతికూలత ఏర్పడే అవకాశం ఉంది.పెట్టుబడిదారులు యుద్ధ భయం కారణంగా పెట్టుబడులు వెనక్కి తీసుకోవడం ప్రారంభించారు. ఇది రూపాయి పతనానికి మరొక దారితీస్తోంది. ఎఫ్ఐఐలు తమ డబ్బును సురక్షిత మార్కెట్లకు తరలిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా వంటి దేశాలకి. ఇది రూపాయిపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది.

రూపాయి పతనం వల్ల దిగుమతి ఆధారిత పరిశ్రమలు ,ముఖ్యంగా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఔషధ రంగాలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. ఎందుకంటే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడి సరుకులు ధరలు పెరిగిపోతున్నాయి. దాంతో వ్యాపార వ్యయాలు పెరిగి, ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం) పెరుగుతోంది. ఇది ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. ఆ దెబ్బ ఎకానమీ మీద పడుతోంది, దీని ప్రభావం తిరిగి రూపాయిపై పడుతోంది.

భారతదేశం గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. ఈ క్రమంలో రూపాయి అనేక అంతర్జాతీయ కరెన్సీలతో పోటీ పడుతుంది. కానీ యుద్ధం వంటి ముప్పు వాతావరణంలో ఈ కరెన్సీలు ఎటువంటి ప్రతిస్పందన ఇవ్వనున్నాయో చూద్దాం. ప్రత్యేకంగా అమెరికన్ డాలర్, యూరో, పౌండ్ స్టర్లింగ్ వంటి కరెన్సీలతో రూపాయి విలువ మారుతోంది. అంతర్జాతీయ వాణిజ్య, పెట్టుబడులు, మార్కెట్ సెంటిమెంట్, మరియు జియోపొలిటికల్ ప్రభావాలు రూపాయి విలువపై కీలకమైన పాత్ర పోషిస్తాయి.

భారతదేశంలో రూపాయి-డాలర్ మారక రేటు ప్రధానంగా అమెరికన్ డాలర్ పై ఆధారపడి ఉంటుంది. 2025 మే 12 నాటికి, రూపాయి %వి%1కి ₹85.60కి చేరుకున్నప్పుడు, అది అంతర్జాతీయ మార్కెట్లో అనేక ప్రశ్నలు లేవనెత్తింది. డాలర్ పటిష్టమైన కరెన్సీగా నిలబడుతోంది. డాలర్‌తో పోల్చినప్పుడు, రూపాయి పతనం వృద్ధి చెందుతుంటుంది. ఈ స్థితి డాలర్‌ను సురక్షిత పెట్టుబడిగా మార్చి, పెట్టుబడిదారులను అమెరికాలోకి ఆకర్షిస్తుంది. దీంతో, రూపాయి విలువ మరింత తగ్గుతుంది.

రూపాయి యూరోతో పోల్చితే కొంత స్థిరంగా ఉండే అవకాశం ఉంది, కానీ యుద్ధం వల్ల యూరో జోక్యం చేయడమే కాదు, ప్రస్తుత ఆర్థిక ఉత్పత్తి వృద్ధి నిత్యం సంక్షోభంలో ఉన్న రీజియనల్ ఎకానమీలను ప్రభావితం చేస్తోంది. యూరో జోక్యం పెరగడం లేదా తగ్గడం, రూపాయికి ఎటువంటి ప్రభావం చూపే దానిపై చెప్పడం కష్టం. మేము ఇది మరింత సానుకూలంగా అంచనా వేయలేము.

బ్రిటిష్ పౌండ్ మార్కెట్లో భారీ స్థాయిలో అభివృద్ధి చెందుతోంది. రూపాయి మరియు పౌండ్ మధ్య మారక రేటు కూడా యుద్ధ సమయంలో ఒకపుడు సానుకూలంగా మారే అవకాశం ఉన్నా, ఇది పరిస్థితి మారడానికి సంబంధించిన కీలక అంశంగా మారింది. పౌండ్ పటిష్టత వృద్ధి చెందడంతో, రూపాయి విలువ తగ్గడానికి సహకరిస్తుంది.

భారత-పాకిస్తాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు అంగీకార వ్యవస్థలను దెబ్బతీసే పరిణామాలను తీసుకొస్తున్నాయి. భారత్‌కు అనేక అంగీకారాలు, ఉద్ధరణాల ద్వారా సహకారం అందించే దేశాల కాపాడుకోవడం చాలా కష్టం అయింది. పాకిస్తాన్‌తో యుద్ధం కారణంగా ఇంధన ఖర్చులు పెరగడం, మరింత ఆర్థిక భారాన్ని లభించడంతో దేశమంతటా ఆర్థిక అస్థిరత పెరిగింది. జియోపాలిటికల్ ఆందోళనల కారణంగా, రూపాయిపై మరింత ఒత్తిడిని కలిగించే అవకాశాలు ఉన్నాయి.

భారతదేశం అంతర్జాతీయ వాణిజ్య భాగస్వామ్యాలు జారీ చేస్తూ, దేశంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. కానీ, రూపాయి పతనం వల్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు దిగిపోతున్నాయి. దీనివల్ల విదేశీ పెట్టుబడులు, దిగుమతులు, చమురు ధరల పెరుగుదల, ఇతర మార్కెట్ల నుండి డాలర్లు తొలగిపోతున్నాయి. అప్పుడు ఆర్ బి ఐ జోక్యం చేసుకుంటూ, మార్కెట్లో మరింత డాలర్ల సరఫరా పెంచుతుంది. అయినప్పటికీ, ఈ తరహా పరిణామాలు రూపాయి విలువను నిరంతరం నెమ్మదించడానికి దారితీస్తున్నాయి.

రూపాయి పతనం కోసం ఒక సాధారణ చర్యను అమలు చేయడం సులభం కాదు. అయితే, భారతదేశం వర్తమాన పరిస్థితిలో మార్కెట్-ఆధారిత పాలసీలను అమలు చేస్తూ, పటిష్టమైన ఆర్థిక వ్యూహాలను రూపొందించుకోవాలి. ప్రభుత్వం ఈ ప్రతికూల స్థితి నుండి బయటపడేందుకు యుద్ధం, విదేశీ పెట్టుబడులు, వ్యాపారాలు, సమగ్ర పరిశ్రమలను కేంద్రీకృత పరచి ఆర్థిక వ్యవస్థకు సమీక్షలు రూపొందించాలి. రుణ బాండ్లకు వ్యతిరేకంగా ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు మరియు ప్రత్యక్ష దేశీయ పెట్టుబడులు వృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించి, ఆర్థిక వ్యూహాలను అమలు చేయాలి.

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సంక్షోభం, అంచనా వేసిన విధంగా, తాత్కాలిక మాత్రమే కాదు. కానీ దీన్ని ఒక అవకాశంగా కూడా మార్చుకోవచ్చు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, పెట్టుబడులను ఆకర్షించడం, జాతీయ వ్యూహాలను ప్రగతిశీలంగా అమలు చేయడం ద్వారా రూపాయి పతనం నివారించవచ్చు. ఈ సమయంలో, భారతదేశం అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలను పునఃరూపకల్పన చేస్తూ, దేశీయ ఆర్థిక శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది.

## దౌత్య నీతి,దండ నీతి తోనే ముందడుగు సాధ్యం

నేడు ప్రపంచమంతా పరోక్షంగానో, ప్రత్యక్షం గానో యుద్ధ భూమిలోనే ఉంది.కొన్ని దేశాలు ఎదురెదురుగా తలపడుతుంటే,మరికొన్ని ముసుగులో దాడులు చేసుకుంటున్నాయి. ఏ దేశమూ యుద్ధానికి బయట ఉండే పరిస్థితి ని అంతర్జాతీయ పరిణామాలు అనుమతించ డం లేదు.అది నేరుగా తలపడుతున్న రష్యా,ఉక్రెయిన్, లేదా ఇజ్రాయెల్,పాలస్తీనా లేదా భారత్ పాకిస్తాన్ కావొచ్చు వాణిజ్య కోణాల్లో డీ కొంటున్న అమెరికా చైనాలు కావొచ్చు. ఒకప్పటి కంటే ప్రస్తుతం ఘర్షణ లకే వాతావరణం ఎక్కువ అనుకూలంగా ఉంది.. సామరస్యత కన్నా.ఇప్పుడు ఏ దేశానికి ఆ దేశం స్వంత బలం,స్వంత వ్యూహం మీదనే ఆధారపడాలి తప్పించి మిగతా మిత్ర ధర్మాలు,ఔచిత్యాలు అని కూర్చుంటే మొదటికే మోసం వస్తుంది.అందుకు అప్రమత్తత తో వ్యవహరించడం కీలకం. భారత్ పై పాకిస్తాన్ ఉగ్రవాదుల్ని ఉసిగొల్పి నది తాజాగా పహల్గాం లో.అందుకు బదులుగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించి పాక్ ఆక్రమిత కాశ్మీరు లో,పాకిస్తాన్ లో ఉగ్రవాద శిబిరాల్ని నేలమట్టం చెయ్యడమే కాకుండా సైనికంగా బలమైన కేంద్రాల్ని కూడా దాదాపు నిర్వీర్యం చేసింది భారత్. చావు దెబ్బ తిన్న పాకిస్తాన్ తన దాడులు విఫలం కాగా సత్యం బోధపడి కాల్పుల విరమణ కు తలూపింది. అయితే ఇక్కడ గమనించాల్సింది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ‘ భారత్ పాక్ ల మధ్య సంధి చేయించానని ‘ చెప్పుకోవడం. భారత ప్రధాని స్పష్టంగా ‘ అదేం లేదు మా ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందం ‘ అన్నారు.కానీ పాకిస్తాన్ ఈ సమస్యను అంతర్జాతీయం చెయ్యడానికే ఎక్కువ ప్రయత్నిస్తుంది.గతంలో ఆగ్రా శిఖరాగ్ర సమావేశం లో కూడా అమెరికా చెప్పబట్టే వచ్చానని అప్పటి పాక్ అధ్యక్షుడు ముషారఫ్ అన్నాడు.ప్రతీ సారి పాక్ పాట అదే.అమెరికా కు కూడా ఆ పాటే ఇష్టం.కాబట్టి అలాంటి పప్పులేం ఉడకవని భారత్ పదేపదే అమెరికాకు,ఇతర దేశాలకు గుర్తు చేస్తుండాలి.పాక్ ఆక్రమిత కాశ్మీరు పై, అధీన రేఖ అంతర్జాతీయ సరిహద్దుగా మార్చాల్సిన విషయంపై మన వైఖరి దృఢంగానే ఉంటుందని చెప్పాలి.తీవ్రవాదులు మళ్లీ తలెత్తితే అందుకు పాక్ బాధ్యత తీసుకోక తప్పదని,మూల్యం భారీగానే ఉంటుందని చేతల్లోనే చెప్పాలి.ఎందుకంటే బలహీనమైన ఆ దేశం మనతో ప్రత్యక్ష యుద్ధం ఏనాటికీ చెయ్యలేదు.చెయ్యగలిగింది పరోక్షంగా ఉగ్రవాదుల్ని పెంచి,మనపై ఎగదోసే ప్రాక్సీ వార్ మాత్రమే.ఆ వ్యూహాన్ని అది వదులుకోదు.వదులుదామన్నా వదలనివ్వకుండా మనపై ఎగదోసే శక్తులకు కొదవ లేదు. కాబట్టి ఆ దేశాన్ని బలహీన పరిచి,అలాంటి సాహసం చేయడం మరింత ప్రమాదం అని గ్రహించేలా భారత్ వ్యవహరించాలి.అందుకు దండ నీతి తో బాటు దౌత్య నీతి కూడా అవసరం.ప్రపంచ దేశాలు నయానో భయానో భారత్ నే సపోర్ట్ చేసేలా దేశం ఎదగాలి..ప్రభావ వంత దేశంగా.ఆర్థికంగా కూడా.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931

# దేశ రక్షణ వ్యవస్థలోకి మరో సరికొత్త క్షిపణి.. భార్గవాస్త్ర' విజయవంతంగా పరీక్షించిన భారత్!

### డ్రోన్ విధ్వంసక సూక్ష్మ క్షిపణి వ్యవస్థ ఫిక్స్ చేసిన టార్గెట్లను విజయవంతంగా చేరుకుందన్న అధికారులు

న్యూఢిల్లీః భార్గవాస్త్ర అనేది సూక్ష్మ క్షిపణి ఆధారిత కౌంటర్-డ్రోన్ సిస్టమ్, ఇది డ్రోన్ల నుండి వచ్చే ముప్పును ఎదుర్కోవడానికి రూపొందించబడింది. ఈ బార్గవాస్త్ర రక్షణ రంగంలో భారతదేశం స్వావలంబనను మరింత బలోపేతం చేస్తుంది. హార్డ్ కిల్ మోడ్లో రూపొందించబడిన ఈ భార్గవస్త్ర 2.5 కి.మీ దూరంలో ఉన్న డ్రోన్లను గుర్తించి వాటిని నాశనం చేస్తోంది.
మే 13న గోపాల్పూర్లో ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ సీనియర్ అధికారుల సమక్షంలో ఈ రాకెట్ కోసం మూడు పరీక్షలు జరిగాయి. ఒక్కొక్క రాకెట్ను ప్రయోగించడం ద్వారా రెండు పరీక్షలు నిర్వహించారు. 2 సెకన్లలోపు రెండు రాకెట్లను సాల్వో మోడ్లో ప్రయోగించడం ద్వారా ఒక ట్రయల్ నిర్వహించబడింది. నాలుగు రాకెట్లు ఆశించిన విధంగా పనిచేశాయని, అవసరమైన ప్రయోగ పరిమితులను సాధించాయని, పెద్దఎత్తున డ్రోన్ల దాడుల ప్రభావాన్ని తగ్గించడంలో ఇది సమర్థవంతంగా పనిచేసిందని అధికారులు తెలిపారు .భారత రక్షణ దళాలు శత్రువుల నుంచి డ్రోన్ దాడులను దీటుగా ఎదుర్కొనేందుకు ఈ భార్గవాస్త్రను అభివృద్ధి చేశారు. ఇది 2.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న శత్రు వాహనాలను గుర్తించి, గైడెడ్ మైక్రో బాంబుల ద్వారా వాటిని నిర్వీర్యం చేయగలదు. అయితే ఇది డ్రోన్ల నుండి వచ్చే ముప్పును ఎదుర్కోవడమే కాకుండా, ఆయుధాలతో కూడిన డ్రోన్లను కూడా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఈ వ్యవస్థను నాగ్పూర్కు చెందిన సోలార్ గ్రూప్ దాని అనుబంధ సంస్థ ఎకనామిక్ ఎక్స్ప్లోజివ్స్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది.



# సెమీ కండక్టర్ మిషన్ మరింత వేగవంతం

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్
- డిస్ప్లే డ్రైవర్ చిప్లను తయారీ ప్లాంట్ నిర్మాణం
- డిజైన్ అవుట్పుట్ నెలకు 36 మిలియన్ యూనిట్లు సామర్థ్యం
- రక్షణ పరికరాలు మరియు కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ కి ప్రోత్సాహం

న్యూఢిల్లీ మోదీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు సమాచారం. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ సమావేశ వివరాలను వెల్లడించారు. అందులో భాగంగా యూపీలోని జీవర్ లో ఆరో సెమీకండక్టర్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. కాగా యూపీ ఏర్పాటు చేయనున్న సెమీ కండక్టర్ యూనిట్ కు రూ. 3706 కోట్ల రూపాయల ఖర్చు కానుందని వివరించారు. యూనిట్ ఏర్పాటుతో 2 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. కాగా దేశంలో సెమీకండక్టర్ల యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. అందులో భాగంగానే మరో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. అయితే ఒక యూనిట్ లో ఈ ఏడాదిలోనే ఉత్పత్తి ప్రారంభమవుతుందని తెలిపారు.
సెమీ కండక్టర్ల యూనిట్ లో నెలకు 3.6 కోట్ల చిప్ ల ఉత్పత్తి జరుగుతుందని స్పష్టం చేశారు. హెచ్ సీఎల్, ఫాక్స్ కాన్ సంస్థల జాయింట్ వెంచర్ గా సెమీకండక్టర్ యూనిట్ ను ఏర్పరుస్తున్నామని చెప్పారు. 270 యూనివర్శిటీల్లో సెమీ కండక్టర్ టెక్నాలజీపై విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. ఇప్పటికే సెమీ కండక్టర్ టెక్నాలజీపై 70 స్టార్టప్ కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. స్టూడెంట్స్ రూపొందించిన 20 చిప్స్ ను మొహాలిలో ఉత్పత్తి చేసినట్టు వివరించారు. రాబోయే రోజుల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు రెడీ అవుతున్నారని పేర్కొన్నారు. దేశం సెమీకండక్టర్ ప్రయాణంలో ముందుకు సాగుతున్న కొద్దీ, పర్యావరణ వ్యవస్థ భాగస్వాములు భారతదేశంలో తమ సౌకర్యాలను స్థాపించారు. అప్లైడ్ మెటీరియల్స్ మరియు లామ్ రీసెర్చ్ రెండు అతిపెద్ద పరికరాల తయారీదారులు. రెండూ ఇప్పుడు భారతదేశంలో ఉనికిని కలిగి ఉన్నాయి. మెర్క్, లిండే, ఎయిర్ లిక్విడ్, ఐనాక్స్ మరియు అనేక ఇతర గ్యాస్ మరియు రసాయన సరఫరాదారులు మన సెమీకండక్టర్ పరిశ్రమ వృద్ధికి సిద్ధమవుతున్నారు. 2027 నాటికి ఇండస్ట్రియల్ గా చిప్ ల ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నారు. అలాగే నోయిడా, బెంగళూరులో డిస్ ప్లే చిప్స్ హబ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతి ఐఐటీ విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.



ఆమోదించబడిన యూనిట్ హెచ్సిఎల్ మరియు ఫాక్స్కాన్ జాయింట్ వెంచర్. హార్డ్వేర్ను అభివృద్ధి చేయడం మరియు తయారు చేయడంలో హెచ్సిఎల్ కి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఎలక్ట్రానిక్స్ తయారీలో ఫాక్స్కాన్ ప్రపంచ ప్రధాన సంస్థ. వారు కలిసి యమునా ఎక్స్ప్రెస్వే ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ అథారిటీ లేదా జెవార్ విమానాశ్రయం సమీపంలో ఒక ప్లాంట్ను ఏర్పాటు చేస్తారు. ఈ ప్లాంట్ మొబైల్ ఫోన్లు, ల్యాప్టాప్లు, ఆటోమొబైల్స్, పిసీలు మరియు డిస్ప్లే ఉన్న అనేక ఇతర పరికరాల కోసం డిస్ప్లే డ్రైవర్ చిప్లను తయారు చేస్తుంది. ఈ ప్లాంట్ నెలకు 20,000 వేఫర్ల కోసం రూపొందించబడింది. డిజైన్ అవుట్పుట్ సామర్థ్యం నెలకు 36 మిలియన్ యూనిట్లు.
భారత్లో ల్యాప్టాప్, మొబైల్ ఫోన్, సర్వర్, వైద్య పరికరం, పవర్ ఎలక్ట్రానిక్స్, రక్షణ పరికరాలు మరియు కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ వేగంగా అభివృద్ధి చెందడంతో సెమీకండక్టర్కు డిమాండ్ పెరుగుతుండడంతో, ఈ కొత్త యూనిట్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు మరింత తోడ్పడుతుంది.

# రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల భేటీ



న్యూఢిల్లీ: భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్తో పాటు త్రివిధ దళాధిపతులు భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా పూర్తి చేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన వివరాలను అధికారులు రాష్ట్రపతికి వివరించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు పోరాడిన తీరును ఈసందర్భంగా రాష్ట్రపతి అభినందించారు.

# 'ఆపరేషన్ సిందూర్'పై దుష్ప్రచారం

### భారత్ లో గ్లోబల్ టైమ్స్ ఖాతా బ్లాక్

### తప్పుడు కథనాలు వ్యాప్తి చేస్తోందని భారత ప్రభుత్వం ఆగ్రహం




న్యూఢిల్లీ : చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్కు చెందిన ఎక్స్ ఖాతాను భారత్ నిలిపివేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి అసత్య సమాచారాన్ని ప్రచురిస్తుందని పేర్కొంటూ దానిని బ్లాక్ చేసింది. ఆ ఖాతాను ఓపెన్ చేయగానే అకౌంట్ విత్హెల్డ్ అని కనిపిస్తోంది. అలాగే మరో చైనా మీడియా సంస్థ షిన్హువా సామాజిక మాధ్యమ ఖాతాను కూడా నిలిపివేసింది. అంతేగాకుండా తుర్కియేకు చెందిన 'టీఆర్టీ వరల్డ్'ను ఎక్స్ అకౌంట్పై కూడా వేటు వేసింది. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్తో భారత్ బలగాలు బదులు ఇచ్చాయి. పాక్లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే మన మిలిటరీ ఆపరేషన్పై గ్లోబల్ టైమ్స్ కవరేజ్ను ఉద్దేశించి చైనాలోని భారత దౌత్య కార్యాలయం ఇప్పటికే స్పందించింది. డియర్ గ్లోబల్ టైమ్స్ అంటూ నేరుగా పోస్టు పెట్టింది. ఈరకమైన తప్పుడు సమాచారాన్ని ప్రచురించే ముందు వాస్తవాలను ధ్రువీకరించుకోవాలని సిఫారసు చేస్తున్నామని రాసుకొచ్చింది. "ఆపరేషన్ సిందూర్ విషయంలో పాకిస్థాన్ అనుకూల ఖాతాలు నిరాధార కథనాలు వ్యాప్తి చేస్తున్నాయి. ధ్రువీకరణ లేకుండా సమాచారాన్ని షేర్ చేయడం బాధ్యతారాహిత్యాన్ని ప్రతిబింబిస్తుంది" అని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో నెట్టింట్లో చక్కర్లు కొట్టిన అసత్య ప్రచారానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఎప్పటికప్పుడు చెక్ పెట్టింది. ఫ్యాక్ట్చెక్ చేస్తూ వాస్తవాలను బయటపెట్టిన సంగతి తెలిసిందే.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా బిఆర్ గవాయి ప్రమాణ స్వీకారం

న్యూ ఢిల్లీ: భారత నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి (బి.ఆర్. గవాయి) నేడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ నియామకంతో జస్టిస్ గవాయి భారతదేశానికి 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టినట్టయింది. దేశ అత్యున్నత న్యాయస్థానానికి సారథ్యం వహించనున్న జస్టిస్ గవాయి నియామకంలో ఒక చారిత్రక విశేషం ఉంది. భారత న్యాయవ్యవస్థ చరిత్రలో ప్రధాన న్యాయమూర్తి పదవిని అలంకరించిన తొలి బౌద్ధ మతస్థుడిగా ఆయన గుర్తింపు పొందారు. కాగా, గవాయి పదవీ ప్రమాణ స్వీకారానికి ఉప రాష్ట్రపతి ధన్కడ్, ప్రధాని మోదీ, పదవీ విరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా ఇతర ప్రముఖులు హాజరయ్యారు...ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు అభినందనలు తెలిపారు.



2019 మే 24 నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న ఆయన అనేక రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా చరిత్రాత్మక తీర్పుల్ని వెలువరించారు. సీజేఐగా ఆరు నెలలు కొనసాగి నవంబరు 23న పదవీవిరమణ చేస్తారు. సీజేఐ పీఠాన్ని అధిరోహించిన రెండో దళిత వ్యక్తిగా గవాయ్ పేరు పొందారు. మహారాష్ట్రలోని అమరావతిలో 1960 నవంబరు 24న జన్మించిన గవాయ్ 1985 మార్చి 16న న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. 2003 నవంబరు 14న బాంబే హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ గవాయ్ 2005 నవంబరు 12న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొంది ఆ హైకోర్టు ప్రధాన ధర్మాసనం ఉన్న ముంబయితోపాటు, నాగ్పుర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో సేవలందించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. గత ఆరేళ్లలో జస్టిస్ గవాయ్ సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని రాజ్యాంగ, పరిపాలన, సివిల్, క్రిమినల్ చట్టాలు, వాణిజ్య వివాదాలు, ఆర్బిట్రేషన్, విద్యుత్తు, విద్య, పర్యావరణానికి సంబంధించిన కేసులను విచారించారు.
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా మంగళవారం పదవీ విరమణ చేశారు. సుప్రీంకోర్టు ఆవరణలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆయన కీలక ప్రకటన చేశారు. తాను ఇకపై ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టబోనని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు.
గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా, న్యాయమూర్తులుగా



పనిచేసిన పలువురు పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ పదవులు చేపట్టిన విషయం తెలిసిందే. ఇది విమర్శలకు తావిస్తోంది. ఈ తరుణంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా తాను పదవీ విరమణ తర్వాత ఏ ప్రభుత్వ పదవీ చేపట్టబోనని ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.
ఇదే క్రమంలో న్యాయవాద వృత్తిలో పెరిగిపోతున్న అసత్య ధోరణిని ఆయన ప్రస్తావించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేయాలని సూచించారు. న్యాయ రంగానికి తన సేవలను కొనసాగిస్తానని ఖన్నా పేర్కొన్నారు. న్యాయవాదిగా, న్యాయమూర్తిగా తన రెండు ఇన్నింగ్సు ముగిశాయని, ఇక మూడో ఇన్నింగ్సో న్యాయరంగానికి సేవలు అందించే మరో పని చేపట్టబోతున్నట్లు తెలిపారు.

# మహిళలకు లీగల్ పోస్టులు ఇవ్వరా?

### రఫేల్ జెట్లే నడుపుతున్నారు..సైన్యంలోని లీగల్ బ్రాంచీల్లోకి వాళ్లను ఎందుకు నియమించరు? కేంద్రానికి సుప్రీం ప్రశ్న



ఢిల్లీ: భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచీ పోస్టుల్లో మహిళా అధికారులు తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఆ పోస్టులకు స్త్రీ-పురుష నిష్పత్తి వర్తించదని నిబంధన ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు అనుసరించడం లేదని అడిగింది. రఫేల్ లాంటి అత్యాధునిక యుద్ధ విమానాలనే అమ్మాయిలు నడుపుతున్నప్పుడు.. లీగల్ పోస్టులు ఎందుకు ఇవ్వడం లేదని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. సైన్యం లోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం జరిగిన పరీక్షల్లో అర్షూనూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వీరిని విధుల్లోకి తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉనప్పటికీ.. మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పిటిషన్పై ఇటీవల విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత వాయుసేనలో మహిళలు రఫేల్ యుద్ధ విమానాలను నడిపేందుకు అనుమతి ఉన్నప్పుడు.. ఆర్మీలోని లీగల్ బ్రాంచీల్లో పురుషుల కంటే ఎక్కువగా మహిళలను విధుల్లోకి తీసుకోవడంలో కష్టమేముంది? స్త్రీ-పురుష భేదంతో సంబంధం లేకుండా అవి తటస్థ పోస్టులను కేంద్రం చెప్పినప్పుడు.. మహిళలకు ఎందుకు ఎక్కువ పోస్టులను కేటాయించడం లేదు? స్త్రీ-పురుష సమానత్వం అంటే మహిళలు, పురుషులకు సమాన అవకాశాలు కల్పించడం కాదు. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా అర్హత ఉంటే అవకాశం ఇవ్వడమే" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనంతరం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది.

# కర్నల్ సోఫియాపై అభ్యంతరకర వ్యాఖ్యలు

- . ఖండించిన జాతీయ మహిళా కమిషన్
- మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా పై కేసు
- మహిళలను కించరిచిన మంత్రి పై వేటు వేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్

దిల్లీ: పాకిస్థాన్తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీ )పై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న కొంతమంది వ్యక్తులు స్త్రీల పట్ల అలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని కమిషన్ ఛైర్ పర్సన్ విజయ రహాట్కర్ వ్యాఖ్యానించారు. ఇది మన సమాజంలోని మహిళల గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా దేశ భద్రతలో ముఖ్యపాత్ర పోషిస్తున్న కుమార్తెలను అవమానించినట్లు అవుతుందని పేర్కొన్నారు.
మంత్రి పేరు నేరుగా ప్రస్తావించనప్పటికీ గౌరవనీయ స్థానాల్లో ఉన్నవారు స్త్రీల పట్ల గౌరవప్రదమైన వైఖరిని పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. "కర్నల్ సోఫియా ఖురేషీ దేశం గర్వించదగ్గ భారత పుత్రిక. దేశాన్ని ప్రేమిం చే భారతీయులందరికీ సోదరి. ఎంతో ధైర్యం, అంకిత భావంతో ఆమె దేశసేవ చేస్తున్నారు. అటువంటి మహిళలను చూసి దేశం గర్వపడుతోంది. దేశం ప్రగతిశీల అభివృద్ధి వైపు వెళ్లాలంటే స్త్రీలు ప్రతి రంగంలోనూ ముందు వచ్చి నాయకత్వం చేపట్టాలి. మహిళలపై అగౌరవ వ్యాఖ్యలు చేయడం దేశాభి వృద్ధిని అడ్డుకోవడమే " అని మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ విజయ రహాట్కర్



సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.
ఓ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశించి ప్రసంగించారు. 'వాళ్లు (ఉగ్రవాదులు) మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేసి వితంతువుల్ని చేశారు. వాళ్ల (ఉగ్రవాదుల) మతానికి చెందిన సోదరిని సైనిక విమానంలో మోదీజీ పాక్కు పంపించి పాఠం నేర్పించారు' అని ఇండోర్ సమీప గ్రామంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాన్ని రేకెత్తించాయి. ఆయన మంత్రి పదవిపై వెంటనే వేటువేయాలని కాంగ్రెస్ నేతలు ప్రధానికి విజ్ఞప్తిచేశారు. మంత్రి వ్యాఖ్యలు అత్యంత సిగ్గుచేటుగా, కించపరిచేవిగా ఉన్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తప్పుబట్టారు.
తన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత రావడంతో మంత్రి క్షమాపణలు తెలియజేశారు. ఉగ్రవాదుల దుశ్చర్యలతో తన మనసు వికలమై అలాంటి వ్యాఖ్యలు చేశానని, కులమతాలకు అతీతంగా ఖురేషీ చేసిన సేవలకు తాను సెల్యూట్ చేస్తున్నానని విలేకరులకు చెప్పారు. ఆమెను కించపరిచే ఆలోచన కలలో కూడా రాదని, తన మాటలు ఎవరినైనా నొప్పిస్తే పదిసార్లు క్షమాపణ చెప్పేందు కు సిద్ధమని అన్నారు. అయితే విషయానికి సంబంధించి ఆయనపై కేసు నమోదు చేయాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. ఎట్టిపరిస్థితుల్లోనూ నాలుగు గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించినట్లు సమాచారం

# భారత్ పై యూనస్ అక్కసు

### 'సెవెన్ సిస్టర్స్' పై మరోసారి నోరుపారేసుకున్న బంగ్లా ప్రభుత్వాధినేత

### బంగ్లా, నేపాల్ లతో పాటు ఈశాన్య రాష్ట్రాలకు ఆర్థిక ప్రణాళిక అందించాలని డిమాండ్

ఢాకా : బంగ్లాదేశ్ తాత్కాలిక సారథిగా బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుంచి మహమ్మద్ యూనస్ భారత్ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నారు. మరోసారి ఈశాన్య రాష్ట్రాల గురించి మాట్లాడి.. భారత్పై అక్కసు వెళ్లగక్కారు. బంగ్లాదేశ్, నేపాల్, ఈశాన్య రాష్ట్రాలకు సమగ్ర ఆర్థిక సమైక్యతా ప్రణాళిక అవసరమని వ్యాఖ్యలు చేశారు. జలశక్తి, ఆరోగ్య సంరక్షణ, రవాణా, మౌలిక సదుపాయాలు వంటి అంశాల్లో సహకారం ముఖ్యమంటూ మాట్లాడారు. నేపాల్ డిప్యూటీ స్పీకర్తో భేటీ సందర్భంగా మన రాష్ట్రాల ప్రస్తావన తెచ్చారు. భారత్కు క్రమంగా దూరమవుతున్న బంగ్లా.. పాకిస్థాన్, చైనాతో సంబంధాల కోసం ఆరాటపడుతూ ఈ తరహా వైఖరిని ప్రదర్శిస్తుంది. గత నెల యూనస్ చైనాలో పర్యటించిన సందర్భంగా.. బంగ్లాదేశ్లో డ్రాగన్ తన కార్యకలాపాలు విస్తరించుకోవచ్చంటూ ఆహ్వానం పలికిన సంగతి తెలిసిందే. అక్కడితో ఆగకుండా భారత ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసి నోరుపారేసుకున్నారు. "భారత ఈశాన్య ప్రాంతంలోని ఏడు రాష్ట్రాలను సెవెన్ సిస్టర్స్ అంటారు. అవి బంగ్లాదేశ్తో భూపరివేష్టితమై ఉన్నాయి. వారు సముద్రానికి చేరుకోవడానికి వేరే మార్గం లేదు. ఈ ప్రాంతంలో సముద్రానికి మేమే రక్షకులం. కాబట్టి ఇది భారీ అవకాశం. చైనా ఆర్థిక బేస్ను విస్తరించుకోవడానికి అనుకూలంగా ఉంటుంది" అని వ్యాఖ్యలు చేసినట్లుగా ఉన్న ఓ వీడియో వైరల్ అయింది. దానికి భారత్ నుంచి స్ట్రాంగ్ కౌంటర్ కూడా వచ్చింది. "బంగాళాఖాతం చుట్టూ ఉన్న, దాని సమీపంలోని దేశాలకు ఉమ్మడి ఆసక్తులు, ఆందోళనలు రెండూ ఉన్నాయి. వాటిలో కొన్నింటికి మన చరిత్ర దోహదం చేసింది. ఇతర ప్రాధాన్యాలు ఈ ప్రాంతం శ్రేయస్సును పక్కనపెట్టాయి. బంగాళాఖాతంలో భారత్కు 6,500కి.మీ. మేర పొడవైన తీరరేఖ ఉంది. భారతదేశం ఐదు బిమ్స్టెక్ సభ్య దేశాలతో సరిహద్దును కలిగిఉంది. అలాగే ఆసియన్ దేశాలతో అనుసంధానాన్ని అందిస్తోంది. ముఖ్యంగా మా ఈశాన్య ప్రాంతం బిమ్స్టెక్ కనెక్టివిటీ హబ్గా వృద్ధి చెందుతోంది. రోడ్లు, రైల్వేలు, జలమార్గాలు, గ్రిడ్లు, పైప్లైన్ నెట్వర్క్లతో ఈ ప్రాంతం పసిఫిక్ మహాసముద్రం వరకు అనుసంధానం అవుతోంది. ఇది నిజంగా గేమ్ ఛేంజర్" అని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, త్రిపురను సెవెన్ సిస్టర్లా పిలుస్తారు.

# పాక్‌తోనే కలసి నడుస్తాం

- తుర్కియే అధ్యక్షుడు నిస్సిగ్గు ప్రకటన
- మన దేశంపై పాక్ ప్రయోగించిన డ్రోన్లన్నీ తుర్కియే అందించినవే

న్యూఢిల్లీ: పాక్తో ఉద్రిక్తతల వేళ భారత్కు వ్యతిరేక వైఖరి తీసుకుని దాయాది పాక్కు అన్ని విధాలా సహకరించిన తుర్కియే ఆ తర్వాత భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ జరిగినా తన వైఖరిలో మార్పు లేదంటూ తాజాగా ప్రకటించింది. పాక్కు మద్దతు కొనసాగుతుందని పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్ బైజాన్ మాత్రమే పాక్కు మద్దతు ప్రకటించాయి. ఉగ్రిక్తతల వేళ తుర్కియే డ్రోన్లనే పాక్ మన దేశంపై ప్రయోగించింది. సైనిక సిబ్బందిని పంపినట్టు కూడా ప్రచారం జరిగింది. దీంతో టర్కీ, అజర్బైజాన్ను బహిష్కరించాలంటూ భారత్ ప్రజానీకం మండిపడింది. అయినప్పటికీ భారత్పైవిషం కక్కడంలో పాక్తో అంటకాడుతున్న తుర్కియే మరో సారి తన నైజం చాటుకుంది. పాక్ ప్రధాని షెహబాజ్ సరీఫ్ తమ "విలువైన సోదరుడు" అంటూ తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ తాజాగా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.
దీనికి ముందు, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఎర్డోగాన్ నాయకత్వం తమకు ఇచ్చిన మద్దతు, సంఘీభావానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇరుదేశాల మధ్య సోదర మైత్రిని పెంపొందించిన ఎర్డోగాన్ను ప్రశంసలతో ముంచెత్తారు. పాక్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడల్లా తమను తుర్కియే ఆదుకుంటూ వచ్చిందన్నారు. దక్షిణాసియాలో శాంతిని పెంపొందించేందుకు నిర్మాణాత్మక పాత్ర పోషించిన తుర్కియేకు కృతజ్ఞతలు తెలిపారు. ఇరుదేశాలు, ప్రజల అభివృద్ధికి మునుముందు కూడా పరస్పర సహకారం కొనసాగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**విలువైన సోదరుడు**

ఇందుకు ఎర్డోగాన్ తాజాగా 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రపంచంలోనే మన రెండు దేశాల మధ్య సంబంధాలు నిజమైన మైత్రికి ఉత్తమ ఉదాహరణగా నిలుస్తాయి. పాకిస్థాన్లో శాంతి, సుస్థిరతకు టర్కీ కట్టుబడి ఉంది. పాకిస్తాన్ అనుసరిస్తున్న నిలకబడైన విధానాన్ని అభినందిస్తున్నాం. చర్చలకు ప్రాధాన్యతనిస్తూ, వివాదాస్పద అంశాలను పరిష్కరించుకునేందుకు పాక్ అనుసరిస్తున్న ధోరణి ప్రశంసనీయం. మీ సంతోష సమయాల్లోనే కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లోనూ ఎప్పుడూ తుర్కియే అండగా నిలుస్తూ వచ్చింది. భవిష్యత్తులోనూ మా మద్దతు కొనసాగుతుంది" అని ఎర్డోగాన్ పేర్కొన్నారు.
పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం మీడియా సమావేశంలో వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ, భారత పౌర ప్రాంతాలు, మిలటరీ బేస్లపై పాకిస్థాన్ జరిపిన దాడుల్లో తుర్కియే డ్రోన్లను ఉపయోగించినట్టు వెల్లడించారు. తుర్కియే తయారుచేసిన ఆసిస్గార్డ్ సాంగర్



మోడల్ డ్రోన్లను పాక్ వాడినట్టు చెప్పారు. కాగా, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తుర్కియాకు భారత్ చేసిన సాయాన్ని మరిచిపోయి పాక్కు మద్దతుగా నిలబడటంపై భారత ప్రజానీకం నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. తుర్కియే, అజర్బైజాన్లను బహిష్కరించాలంటూ డిమాండ్లు వచ్చాయి. ఇందుకు స్పందించిన 'ఇక్సిగో' ట్రావెల్ అండ్ బుకింగ్ సంస్థ టర్కీ, అజర్బైజాన్, చైనాలకు అన్ని విమాన, హోటల్ బుక్కింగ్స్ను రద్దు చేస్తునట్టు ప్రకటించింది.

# చర్చల ద్వారా శాంతిని నెలకొల్పండి

### ఆపరేషన్ కగార్ పై మావోయిస్టులు లేఖ..



ఛత్తీస్గఢ్: చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని కోరుతూ మరో లేఖ విడుదల చేసింది మావోయిస్ట్ పార్టీ. భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ఈ లేఖ రిలీజ్ చేశారు. శాంతియుత సంభాషణల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి మా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని.. గౌరవనీయులైన మోదీ ప్రభుత్వం దీనికి అనుకూలంగా ఉందో లేదో స్పష్టం చేయా లని ఆ లేఖలో కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి, ఆపరేషన్ కగార్ను ఆపడానికి ముందుకు రండిని సదరు లేఖలో కోరారు. శాంతి చర్చలు జరపడానికి ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ముందుకు రండి...అంటూ అటు పౌర హక్కుల ప్రజాస్వామ్యవాదులకు కూడా మావోయిస్ట్ పార్టీ ఈ సందర్భంగా పిలుపునిచ్చింది.
ఇలా ఉండగా, 'ఆపరేషన్ కగార్' పేరుతో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ముందుకు సాగుతోంది కేంద్రం. అయితే, భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ కగార్ను తాత్కాలికంగా వాయిదా వేసింది ప్రభుత్వం. ఇక, తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ఎప్పుటి నుంచో చెబుతూ వస్తున్నారు. మరోవైపు శాంతి చర్చలు జరపడానికి ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ఆంటూ పౌర హక్కుల సంఘాలు కూడా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాంతి నెలకొల్పాలని కోరుతూ మరో లేఖ విడుదల చేసింది మావోయిస్టు పార్టీ.

# యూపీఎస్సీ చైర్మన్ గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ కుమార్‌ని నియమిస్తూ ఉత్తర్వులు

న్యూఢిల్లీః యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త ఛైర్ పర్సన్ గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ నియమితులయ్యారు. అజయ్ కుమార్ నియామకాన్ని ప్రకటిస్తూ డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ ఆఫ్ ట్రైనింగ్ మంగళవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 316(1) ప్రకారం డాక్టర్ అజయ్ కుమార్ ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా నియమించారు.

**1985 బ్యాచ్ ఐఏఎస్ :** యూపీఎస్సీ చైర్మన్ గా కేరళ కేడర్ కు చెందిన 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన అజయ్ కుమార్ పదవీకాలం ఆయన ఆ పదవి చేపట్టిన నాటి నుంచి ప్రారంభమవుతుందని డీవోపీటీ తెలిపింది. అజయ్ కుమార్ కన్నా ముందు కేంద్ర ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి ప్రీతి సుడాన్ యూపీఎస్సీ చైర్మన్ గా ఉన్నారు. ఆమె పదవీ కాలం ఏప్రిల్ 29, 2025 తో ముగిసింది. మనోజ్ సోనీ ఆకస్మికంగా రాజీనామా చేయడంతో యూపీఎస్సీ చీఫ్ గా ప్రీతి సూడాన్ ను 2024 జూలైలో నియమించారు. తన పదవీకాలం ముగియడానికి ముందే రాజీనామా చేయాలని మనోజ్ సోనీ నిర్ణయం తీసుకోవడం వెనుక వ్యక్తిగత కారణాలను పేర్కొన్నారని ఈ విషయం తెలిసిన వారు తెలిపారు.

**సోనీ రాజీనామా వివాదం :** యూపీఎస్సీ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టడానికి ముందు మనోజ్ సోనీ 2017 జూన్ నుంచి 2023 మే వరకు యూపీఎస్సీ సభ్యుడిగా ఉన్నారు. యూపీఎస్సీ చీఫ్ గా మనోజ్ సోనీ రాజీనామా రాజకీయ వివాదానికి దారి తీసింది. సోనీ రాజీనామాకు యూపీఎస్సీకి సంబంధించిన కుంభకోణాలతో సంబంధం ఉందా అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వంటి నేతలు ప్రశ్నించారు.

**పూజ ఖేడ్కర్ వివాదం :** పూజా ఖేడ్కర్ తన గుర్తింపును తారుమారు చేయడం ద్వారా అదనపు సివిల్ సర్వీసెస్ పరీక్ష ప్రయత్నాలను మోసపూరితంగా పొందారని ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో యుపిఎస్సి గత సంవత్సరం వార్తల్లో నిలిచింది. ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణిగా పూజా ఖేడ్కర్ తాత్కాలిక అభ్యర్థిత్వాన్ని యూపీఎస్సీ గత ఏడాది జూలైలో రద్దు చేసింది. ఖేడ్కర్ చుట్టూ వివాదం చెలరేగడానికి ముందు జూన్ ప్రారంభంలో సోనీ రాజీనామా చేశారు.



సూర్య
విజయవాడ
గురువారం
15 మే 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# ట్రెండింగ్‌లో 'విశ్వంభర' సాంగ్

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ భారీ అంచనాలను నెలకొల్పాయి. ప్రతిష్టాత్మక యు.వి. క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్స్ ని ఫస్ట్ సింగిల్ రామ రామ సాంగ్ తో ప్రారంభించారు. "జై శ్రీ రామ్" అనే నినాదాన్ని ప్రతిధ్వనించే ఈ సాంగ్ మ్యూజిక్ సెన్సేషన్ గా మారి చార్ట్ బస్టర్ గా నిలిచింది. తాజాగా ఈ సాంగ్ యూట్యూబ్ మ్యూజిక్ లో 25o మిలియన్ వ్యూస్ క్రాస్ చేసి అన్ని మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ కొనసాగుతూ బ్లాక్ బస్టర్ హిట్ గా అదరగొడుతోంది. సాంగ్ రిలీజ్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు టాప్ ట్రెండింగ్లో కొనసాగుతుంది. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎక్కడ చూసినా ఈ పాటే వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి డాన్స్ గ్రేస్, ఆస్కార్ విన్నర్ కీరవాణి మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి అద్భుతమైన లిరిక్స్, మ్యాసీవ్ సెట్.. ఆడియన్స్ ని మెస్మరైజ్ చేశాయి. రానున్న రోజుల్లో ఈ సాంగ్ మరింత పెద్ద హిట్ కాబోతోంది. తన బ్లాక్‌బస్టర్ ఫస్ట్ మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ట, విశ్వంభర ని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన డ్రీం ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తున్నారు.



# జూలై 4న 'కింగ్‌డమ్'



విజయ్ దేవరకొండ కథా నాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. మే 30వ తేదీన విడుదల కావాల్సిన ఈ చిత్రం, జూలై 4వ తేదీకి వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. మే 30న విడుదల కావాల్సిన మా 'కింగ్‌డమ్' సినిమాను జూలై 4న విడుదల చేయనున్నామని తెలియజేస్తున్నాము. ముందుగా అనుకున్నట్టుగా మే 30వ తేదీకే సినిమాని తీసుకురావాలని ఎంతగానో ప్రయత్నించాము. కానీ, మన దేశంలో ఇటీవల ఊహించని సంఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రమోషన్‌లు, వేడుకలు నిర్వహించడం కష్టతరమని భావించి, ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయం 'కింగ్‌డమ్'కి మరిన్ని మెరుగులు దిద్ది, సాధ్యమైనంత ఉత్తమంగా మలచడానికి సహాయపడుతుందని మేము విశ్వసిస్తున్నాము. కాస్త ఆలస్యంగా వచ్చినా 'కింగ్‌డమ్' చిత్రం అభిమానులు, ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుంది. జూలై 4న థియేటర్లలో అడుగుపెడుతున్న ఈ చిత్రం, మీ ప్రేమను పొందుతుందని ఆశిస్తున్నాము. విడుదల తేదీ మార్పు విషయంలో తమ మద్దతు ఇచ్చినందుకు దిల్ రాజుకి, నితిన్ కి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము." అని చిత్ర బృందం పేర్కొంది.

# స్టాండింగ్ ఒవేషన్ థ్రిల్లర్ డిఫరెంట్ కాన్సెప్ట్ 'లెవెన్'



నవీన్ చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. ఎ.ఆర్. ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా ఉంది. మే 16న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో నవీన్ చంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

సినిమాకి లెవన్ అనే టైటిల్ పెట్టడానికి కారణం?

అది కథ నుంచి వచ్చిన టైటిల్. సినిమా చూసినప్పుడు మీకే తెలుస్తుంది. సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా వున్నాను. తమిళ్ లో షోస్ జరిగాయి. యునానిమాస్‌గా సూపర్ రెస్పాన్స్. చూసిన ఆడియన్స్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. మేము అనుకున్న ట్విస్ట్‌లు, టర్న్, అడ్రినల్ రష్ మూమెంట్స్ ప్రేక్షకులని ఎక్సయిట్ చేశాయి. ఆడియన్స్ రెస్పాన్స్ పట్ల చాలా హ్యాపీగా వున్నాను. చాలా సంవత్సరాల తర్వాత మంచి థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ దొరికింది.

ఈ థ్రిల్లర్ ఎంత కొత్తగా వుండబోతోంది?

ఇప్పటివరకూ ఏ థ్రిల్లర్ లో రాని ఒక డిఫరెంట్ ఎమోషనల్ కాన్సెప్ట్ ఈ సినిమాలో వుంది. ఆడియన్స్‌కి చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇందులో ప్రతిదానికి లాజిక్ వుంటుంది. ఇందులో ట్విస్ట్ లని ముందుగా డీకోడ్ చేయడం కష్టం.

స్క్రీన్ ప్లే ఎలా వుండబోతోంది? డైరెక్టర్ లోకేష్ గురించి ?

మంచి రైటింగ్ బలం వున్న సినిమా. తెలుగు తమిళ్ రెండు భాషల్లో సినిమా చేయడానికి దాదాపు ఆరు నెలలు సినిమా ప్రీప్రొడక్షన్ చేశాం. లెవన్ చూస్తున్నపుడు విజువల్ గా ఓ కమర్షియల్ సినిమా చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తుంది. నిర్మాతలు చాలా ఖర్చు చేశారు. ఇది డైరెక్టర్, టెక్నికల్ ఫిల్మ్. లోకేష్ సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. సినిమా చూసిన వారంతా డైరెక్టర్ గురించి, రైటింగ్ గురించి ప్రత్యేకంగా చెబుతున్నారు. ఈ సినిమా ఫస్ట్ హాఫ్ ఎంగేజ్ చేస్తుంది. సెకండ్ హాఫ్ మైండ్ బ్లోయింగ్ గా వుంటుంది.

రెండు భాషల్లో సినిమాని షూట్ చేశారా?

అవును. రెండు భాషల్లో డిఫరెంట్ డిఫరెంట్ షాట్స్ తీశాం. స్క్రిప్ట్ ని కూడా ట్రాన్స్ లేట్ చేయలేదు. తెలుగు నుంచి ప్రత్యేకంగా రైటర్ తో రాయించి తెలుగు స్క్రిప్ట్ తో షూట్ చేశాం. నిర్మాతలు ఎక్కడ రాజీపడకుండా ఖర్చు చేశారు. తెలుగు తమిళ్ బైలింగ్వల్ చేయడం ఇప్పుడు అడ్వాంటేజ్ గానే భావిస్తున్నాను. ఈ సినిమాకి తమిళ్ డబ్బింగ్ నేనే చెప్పాను. నాకు ఎనిమిది భాషలు వచ్చు. నా అన్ని సినిమాలకి ప్రతి భాషలో నేనే డబ్బింగ్ చెప్పడానికి ప్రాధాన్యత ఇస్తుంటాను.

# కరాటే కిడ్: లెజెండ్స్‌లో తండ్రి కొడుకుల మ్యాజిక్

సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్మెంట్ ఇండియా నుంచి భారీ అప్‌డేట్. హాలీవుడ్ క్లాసిక్ సిరీస్‌కు చెందిన 'కరాటే కిడ్: లెజెండ్స్' ఇప్పుడు కొత్త ఒరవడిలో భారత్‌లో ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈసారి ప్రత్యేకత ఏంటంటే, బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగన్ తన కుమారుడు యుగ్ దేవగన్‌తో కలిసి ఈ చిత్ర హిందీ డబ్బింగ్ వెర్షన్‌లో పని చేశారు. అజయ్ దేవగన్ జాకీ చాన్ పోషించిన మిస్టర్ హాన్ పాత్రకు గొంతు అందించగా, యుగ్ బెన్ వాంగ్ పోషించిన కథానాయకుడు లీ ఫాంగ్ పాత్రను డబ్బింగ్ చేశాడు. ఇది అజయ్ దేవగన్‌కి తొలిసారి ఇంటర్నేషనల్ సినిమా డబ్బింగ్ చేయడం కాగా, యుగ్‌కి ఇది డబ్బింగ్‌లో గ్రాండ్ ఎంట్రీ. సినిమా కథలో గురువు–శిష్య బంధం ప్రధానాంశంగా ఉండగా, ఆ బంధం వెనుక నిజ జీవిత తండ్రీ–కొడుకుల కెమిస్ట్రీ ఉండడం ఈ వెర్షన్‌కు స్పెషల్ టచ్ ఇస్తోంది. యువతకు స్ఫూర్తినిచ్చే ఈ యాక్షన్ డ్రామా న్యూయార్క్ నేపథ్యంలో సాగుతుంది. షిఫ్ట్ అయిన స్కూల్, కొత్త స్నేహాలు, గొడవలు, శిక్షణతో కూడిన ప్రయాణం ఇవన్నీ కలిపి లీ ఫాంగ్ జీవితంలో కొత్త మలుపులు తిప్పుతాయి. 'కరాటే కిడ్: లెజెండ్స్' సినిమా మే 30, 2025 న దేశవ్యాప్తంగా ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.




# మే 16 'అయ్యనా మానే' వెబ్ సిరీస్



జీ 5 కన్నడ ఒరిజినల్ సిరీస్ 'అయ్యనా మానే' రికార్డుల్ని క్రియేట్ చేసింది. ఐఎమ్‌బిడిలో 8.6 రేటింగ్‌తో ఈ వెబ్ సిరీస్ దూసుకుపోతోంది. కుషీ రవి, అక్షయ నాయక్, మానసి సుధీర్ ప్రధాన పాత్రలుగా రమేష్ ఇందిర దర్శకత్వంలో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. కన్నడ, హిందీ, తమిళ భాషలలో ఇప్పటికే భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ గ్రిప్పింగ్ ఫ్యామిలీ థ్రిల్లర్ ఇప్పుడు మే 16, 2025న తెలుగులో విడుదల కానుంది. దీంతో దక్షిణ భారతదేశం అంతటా 'అయ్యనా మానే' పరిధిని మరింత విస్తృతం కానుంది. చిక్ మంగళూర్ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ముగ్గురు కోడళ్ల రహస్య మరణాల చుట్టూ ఈ కథనం తిరుగుతుంది. ప్రతి మరణం కల దేవత కొండయ్యకు సంబంధించిన శాపం వల్లే జరుగుతుందని నమ్ముతుంటారు. జాజీ (ఖుషీ రవి) కుటుంబంలోకి ప్రవేశించినప్పుడు తన ప్రాణాలను బలిగొంటుందని ఇట్టే గ్రహిస్తుంది. నమ్మకమైన పనిమనిషి తాయవ్వ, సిన్సియర్ ఆఫీసర్ మహేనేష్ మద్దతుతో ఇంటి రహస్యాలను బయటకు తీసుకు వస్తూ ఉంటుంది. సస్పెన్స్, థ్రిల్లర్, ఫ్యామిలీ అంశాలతో తెరకెక్కించిన ఈ కథ ఓటీటీలో అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది.

# 23 లాంటి సినిమా తీయడం ఫిల్మ్ మేకర్ గా వెరీ ఛాలెంజింగ్- రాజ్ ఆర్



దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రాజ్ ఆర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

23 లాంటి కథతోనే ఎందుకు రావాలనిపించింది?

ఇది కోఇన్సిడెంట్లుగా జరిగింది. ప్లాన్ చేసుకున్నది కాదు. 8 ఎ.ఎమ్. మెట్రో తర్వాత బ్రేక్ తీసుకుందామని అనుకున్నాను. ఒక జర్నలిస్ట్ ఫ్రెండ్ ని కలిసినప్పుడు ఆయన చిలకలూరిపేట ఇన్సిడెంట్ గురించి చెప్పారు. ఆ సంఘటన గురించి నాకు తెలుసు. అప్పుడు నాకు 19 ఏళ్ళు. అయితే ఆ సంఘటన ఆ ఘటన గురించి ఇప్పుడు విన్న తర్వాత అందులో చాలా కథలు కనిపించాయి . అయితే చేసిన తప్పుని అప్పుడు సమర్థించడం లేదు సినిమాలో కూడా సమర్థించలేదు. కానీ అది సినిమా ఫార్మెట్ కి పనికొచ్చే కథ కాదనిపించింది. అదే రాత్రి ఫ్రెండ్ కాల్ చేసి చుండూరు ఘటన గురించి చెప్పాడు. ఆ ఇన్సిడెంట్ లో కూడా సినిమాకి పనికొచ్చే కథ లేదు. అయితే ఈ రెండు కథలని కాంట్రాస్ట్ చేసి చూస్తే సినిమాకి పనికొచ్చే కథ కనిపించింది. ఈ రెండు కథలతో పాటు జూబ్లీ హిల్స్ స్టోరీ కూడా ఉంటుంది. అలాగే అమ్మాయి అబ్బాయి ప్రేమ కథ చాలా కీలకం. ఇది చాలా సెన్సిటివ్ టాపిక్. తెలిసి చేసిన తెలియక చేసిన తప్పు తప్పే. ఆ ఘటనల వల్ల ఎన్నో జీవితాలు నాశనం అయిపోయే. చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

ఇందులో రియల్ లైఫ్ ఇన్సిడెంట్ లో ఉన్న వ్యక్తి నటించాడు కదా.. ఆయనలో ఎలాంటి మార్పు గమనించారు?

19 ఏళ్ల వ్యక్తికున్న ఆలోచనలు 35 ఏళ్లప్పుడు ఉండవు. మనిషి ఆలోచనలు అతను తీసుకునే నిర్ణయాలు ఎప్పుడు కూడా వయసుకు తగ్గట్టు మారుతూ ఉంటాయి. దీని వెనుక న్యూరో సైన్స్ ఉంటుంది. ఒకప్పుడు ఒఅక్తి కరెక్ట్ అని అనుకున్న వ్యక్తి ఒక 20 ఏళ్ల తర్వాత రాంగ్ అని అనిపించొచ్చు. చేసిన తప్పులపై పశ్చాత్తాపం ఉంటుంది.

# చివరి దశలో 'త్రిబాణధారి బార్బరిక్'

ప్రస్తుతం ఆడియెన్స్ కంటెంట్ బేస్డ్ చిత్రాలను ఎక్కువగా ఆదరిస్తున్నారు. కొత్త పాయింట్, కొత్త కథల్ని ఎంకరేజ్ చేస్తున్నారు. ఇక మైథలాజికల్ టచ్ ఉన్న మూవీస్‌కు ఇప్పుడు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఈ క్రమంలో బాహుబలి సినిమాతో నేషనల్ వైడ్‌గా కట్టప్ప పాత్రలో అందరినీ ఆకట్టుకున్న సత్యరాజ్ ప్రధాన పాత్రలో 'త్రిబాణధారి బార్బరిక్' అనే చిత్రం రాబోతోంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యులాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిదాల నిర్మించిన ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలైన పాటలు ఇప్పటికే ప్రేక్షకులను అలరించాయి. ప్రస్తుతం 'త్రిబాణధారి బార్బరిక్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఇటీవలె సినిమాను చూసిన టీం ఎంతో సంతోషంగా ఉంది. చిత్రం అద్భుతంగా వచ్చిందన్న కాన్ఫిడెన్స్‌లో ఉన్నారు. పైగా ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా జనాల్లోకి బాగా రీచ్ అయ్యాయి. సత్య రాజ్ చేస్తున్న ప్రమోషన్స్‌కి అందరూ ఫిదా అవుతున్నారు. కంటెంట్ మీద, సినిమా మీదున్న నమ్మకంతో సత్య రాజ్ ఎక్కువగా ప్రమోషన్స్ చేస్తున్నారు.



## రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'వర్జిన్ బాయ్స్'

'వర్జిన్ బాయ్స్' టీజర్ రిలీజై, యూత్‌లో హాట్ టాపిక్‌గా మారింది. గీతానంద్, మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా, శ్రీహాన్, రోనీత్, జెన్నిఫర్, అన్షుల, సుజిత్ కుమార్, అభిలాష్‌లతో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ, దయానంద్ దర్శకత్వంలో రాజా దరపునేని నిర్మాణంలో రాజ్‌గురు ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కింది. తాజాగా విడుదల అయిన టీజర్‌లో యూత్‌ఫుల్ వైబ్స్, కలర్‌ఫుల్ విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. స్మరణ్ సాయి సంగీతం టీజర్‌కు జోష్‌ని జోడించగా, వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఫ్రెష్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపిస్తోంది. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ టీజర్‌ను క్రిస్పీగా మలిచింది. టీజర్‌లో గీతానంద్, మిత్రా శర్మ కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది. హాస్యం, రొమాన్స్, ఎమోషన్స్‌తో కూడిన ఈ కథ, ఆధునిక రిలేషన్‌షిప్స్‌ను తమదైన స్టైల్‌లో చూపించనుందని తెలుస్తోంది. బిగ్ బాస్ ఫేమ్ శ్రీహాన్ క్యారెక్టర్ కామెడీ టైమింగ్ కి రెస్పాన్స్ బాగా వస్తుంది. చిత్రంలో శ్రీహాన్ నుండి మరింత కామెడీని ఆశించవచ్చు అనిపిస్తుంది. టీజర్‌లోని డైలాగ్స్, సీన్స్ ఫన్ ఎలిమెంట్స్‌ను హైలైట్ చేస్తున్నాయి. ఈ సమ్మర్‌లో 'వర్జిన్ బాయ్స్' యూత్‌ను థియేటర్స్‌కు రప్పించే ఫుల్ ఎంటర్‌టైనర్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా కచ్చితంగా యూత్ కి బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు.



## మరోసారి సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పి.జి.విందా

2025 తెలుగు సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు ముగిశాయి. అసోసియేషన్‌లోని సభ్యులందరూ ఎంతో ఉత్సాహంగా ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ ఎన్నికల్లో సభ్యుల అసాధారణ హాజరు




అసోసియేషన్‌లో ఐక్యత, ఉత్సాహాన్ని ప్రతిబింబించింది.

సినిమాటోగ్రఫీ గురించి అం దరికీ అవగాహన కల్పించ టానికి, ఈ రంగంలోని నిపుణుల సాధికారతకు సమర్ధవంతమైన నాయక త్వం, దూరదృష్టితో అవిశ్రాం తంగా పని చేసిన పి.జి.విం దాని సభ్యులు మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో పి.జి.విందా అధ్య క్షుడిగా ఎన్నికకాగా.. రాహుల్ శ్రీవాత్సవ్ జనరల్ సెక్రటరీగా, జి.భీముడు (అలియాస్ జి.శ్రీకాంత్) ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.